వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
బుధవారం 21, డిసెంబర్ 2022 16 పేజీలు

## రాష్ట్రపతి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి



2లో...

### ఆశ్రమ హైస్కూల్‌ళ్ళపై ఐటిడిఏకు

# నిర్లక్ష్యం ఎందుకో..?



**తాడ్వాయి, ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతంలోని ఐటిడిఏ పరిధిలో నడుస్తున్న ఆశ్రమ ఉన్నత పాఠశాలలపై ఐటిడిఏ అధికారుల నిర్లక్ష్యమెందుకో అని పలు గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను మంజూరు చేస్తూ ఐటిడిఏ ద్వారా సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఉన్నాయి. అయినప్పటకీ ఆశ్రమ పాఠశాలల్లో అదనపు గదులు లేక అక్కడక్కడ పాఠశాలలు ఇబ్బందులుపడుతూ పాఠశాల ఆవరణలో పాఠాలు చదువుతున్నారు. ఇదిలా ఉండగా తాడ్వాయిలోని ఆదివాసీ బాలికల కాలేజీలో తరగతి గదులకు హస్టళ్ల నిర్వహణకు ఒకే భవనం కావడంతో ఇక్కట్లు పడుతున్నారు.

2 లో..

- అదనపు గదులు లేకపోవడంతో విద్యార్థుల అవస్థలు
- తాడ్వాయి ఆదివాసీ బాలికల కాలేజీలో ఇక్కట్లు
- సమస్యలను పట్టించుకోక పోవడమే కారణం
- సొంత మేలు కొంత లాభం అనే చందంగా విద్యావిభాగం అధికారులు
- సమస్యలతో అతలాకుతలం అవుతున్న వైనం
- దుప్పట్లు లేక చలికి వణుకుతున్న విద్యార్థులు



### కేసీఆర్ కిట్లతో సరి..

# ఆర్థికసాయమేది..?

- ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న గర్భీణీలు, బాలింతలు
- రెండేళ్లుగా ఎదురుచూపులు..



2 లో..

**వరంగల్, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య మరింత పెంచేందుకు ప్రభుత్వం గత ఐదేళ్ల క్రితం కేసీఆర్ కిట్లు మరియు నగదు పురస్కారాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. బాలింతలు, గర్భీణీలు, నవజాత శిశువులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్ 2022-2023లో కేసీఆర్ కిట్ల పథకాన్ని అమలు చేయడానికి భారీ రూ.443 కోట్ల బడ్జెట్ కేటాయించింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జూన్ 2, 2017లో ఈ పథకాన్ని ప్రారంభించారు.



2లో...

### మెడికల్ కళాశాల రహదారి పనులలో

# పురోగతి కల్పించాలి

**మహబూబాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** మెడికల్ కళాశాల రహదారి పనులలో పురోగతి కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల రహదారి పనులను అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి నిర్మాణాన్ని బ్లాస్టింగ్ పనులను వేగవంతం చేసి పనులలో జాప్యం తగదని, నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

# మన సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవి

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** మన సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని తెలంగాణ రాష్ట్రంలో అన్నిమతాలకు సమాన గౌరవం దక్కిందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు.

2 లో..



# ఆశ్రమ హైస్కూల్‌ళ్ళపై ఐటిడిఏకు నిర్లక్ష్యం ఎందుకో..?

మొదటి పేజీ తరువాయి...

తరగతి గదులలోనే పెట్టెలను భద్రపరుచుకోవడం అదే గదిలో విద్యాభోధన సాగుతున్నది. పలు దఫాలుగా విద్యావిభాగం అదికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికి పట్టింపులేకుండా పోయింది. సమస్యలను పట్టించుకోకపోవడమే కారణమని ఆరోపణలు వస్తున్నాయి. తాడ్వాయిలోని ఆశ్రమ పాఠశాల ఆవరణలో అదనపు గదుల కోసం నూతనంగా భవనాన్ని రూ.80లక్షలతో నిర్మించి అసంపూర్తిగా వదిలివేశారు. నిధుల కొరత మూలంగా పనులను వదిలివేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఐటిడిఏకు సమీపంలో ఉన్న అదనపు భవనాల పనులను పూర్తి చేయకపోవడం ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అంటున్నారు. అంతేకాకుండా విద్యావిభాగం మెరుగుపరిచేందుకు ఉన్నతాధికారులు టిడబ్ల్యూవో, ఏటిడబ్ల్యూవో ఇద్దరిని ప్రభుత్వం నియమించి ఆశ్రమ పాఠశాలలు





నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఎప్పటికప్పుడు ఐటిడిఏలో నిర్వహిస్తున్న సమీక్షా సమావేశాల ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తున్నారు. అయినప్పటికి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో అదనపు గదుల కొరత విద్యావ్యవస్థపై సమస్య నెలకొనడం నిర్లక్ష్యానికి దారి తీస్తుందని అంటున్నారు. పాఠశాలలో చదువుకున్న ఆదివాసీ విద్యార్థుల అబివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్నో నిధులను ఖర్చు చేస్తుంది. కానీ సమస్యలను పరిష్కరించకుండా విద్యావిభాగం అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు సమస్యలతో అతలాకుతలం అవుతున్న వైనం నెలకొంటుంది. ప్రస్తుత చలికాలంలో చలిగడిచిన నాలుగు రోజులుగా విపరీతంగా పెరిగింది. కొన్ని పాఠశాలల్లో ఇప్పటికి దుప్పట్లు అందకపోవడంతో విద్యార్థులు చలికి వణికిపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఐటిడిఏ పీవో దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# రాష్ట్రపతి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**



మొదటి పేజీ తరువాయి...

**వెంకటాపూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ఈ నెల 28న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జిల్లా పర్యటనలో భాగంగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శన కోసం వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. వెంకటాపూర్ మండలంలోని పాలంపేట లోని హెలీప్యాడు, దేవాలయం సుందరీకరణ పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పతి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్ఓ కూతాటి రమాదేవి, డిఆర్డీఓ నాగ పద్మజ, డిపిఓ వెంకయ్య, ఈఈ పంచాయతీ రాజ్ వెంకటేశ్వర్లు, డీఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వర్ రావు, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ మంజుల, సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.

# మన సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవి





మొదటి పేజీ తరువాయి...

మండలంలోని వడ్లకొండ రోడ్డులో ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం క్రైస్తవ ఆత్మీయ సమ్మేళం, పండుగ దుస్తుల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్నిమతాలకు సమాన గౌరవం దకేనకలా సీఎం కేసీఆర్ కార్యాచరణ చేపట్టారని అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జనగామ జిల్లా క్రైస్తవుల కోరికమేరకు సమాధుల స్థలం ఏర్పాటుకు కృషిచేస్తానని ఆయన తెలిపారు. జనగామలో అందరి సౌకర్యార్థం కమ్యునిటిహాల్ ఆఫీసర్స్ క్లబ్ విధంగా ఒక భవన నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ భగవంతుడు ఉన్నాడని నమ్మకం ఉంటే ఆయనే నడిపిస్తాడని అది ఏ మతమైనా ఏ కులమైనా ఆపదలో సహాయం చేసే ప్రతీ వ్యక్తిలో దేవుడు ఉంటాడని అలా మనుషుల రూపంలో దేవుడు మన మధ్యలోనే ఉంటాడని చెప్పారు. మనం చేసే మంచి చెడు అన్ని భగవంతుడు చూస్తాడని అందుకే మనిషి మనిషికి గౌరవించుకోవడం మంచి లక్షణం అని అన్నారు. మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం అనేక ప్రత్యేక సంక్షేమ పథకాలు, ఆర్థికసహాయం, రుణాలు, విద్యాసహాయం తదితర కార్యక్రమాలు, మైనార్టీ సంక్షేమ శాక, మైనార్టీ కార్పోరేషన్ ద్వారా చేపడుతుందన్నారు. ప్రతి పేదవారు పండుగను పండుగలా చేసుకునేందుకు ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగానే క్రిస్మస్ పండుగ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోకల జమున, ఆర్డీవో మధుమోహన్, రైతుబంధు సమన్వయ కమిటీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడినడ, క్రైస్తవ మత పెద్దలు కెఎం.జాన్, ఫాదర్ ఇన్నారెడినడ, ఎంపీపీ కళింగరాజు, జడ్పీటీసీ దీపిక, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎండి.ఇస్మాయిల్, క్రైస్తవులు దేవదాసు, ఫిలిప్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఆగడాలు అరికడతాం

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్**



**మహబూబాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ఇటీవల జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరగాళ్ల ఆగడాలు పెరిగిపోతున్నాయని ఇలాంటి సమయంలో వారి ఆగడాలకు అడ్డుకట్టవేస్తామని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ లక్ష పదివేల రూపాయలు పోగొట్టుకోగా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే అప్రమత్తమైన పోలీసులు 1930 ఫోన్ చేసిన గంట వ్యవధిలోనే నేరగాళ్ల ఖాతాలను బ్లాక్ చేయించి బాధితులకు నగదును ఇప్పించడం జరిగిందన్నారు. అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండి పూర్తి సమాచారాన్ని ఎవరికీ తెలియపర్చకుండా గోప్యంగా ఉంచాలని, ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు.

# కేసీఆర్ కిట్లతో సరి.. ఆర్థికసాయమేది..?

మొదటి పేజీ తరువాయి...

గర్బిణీలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించేలా ప్రోత్సహించడం మరియు "సి" సెక్షన్ శస్త్ర చికిత్సలను నిరుత్సాహపరచడం ఈ పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం. ఆపరేషన్లు మహిళల ఆరోగ్యంపైన వారి కుటుంబంపై ఆర్థిక ప్రభావం చూపుతుంది. గర్బిణీలకు దశలవారీగా ఆర్థికసాయంగా మగ బిడ్డ పుడితే రూ.12 వేలు, ఆడబిడ్డకు రూ.13 వేలు నగదు అందిస్తూ వచ్చింది. కొన్నాళ్ళు ఈ పథకం సజావుగా సాగింది. రెండేళ్లుగా ప్రసవం జరిగిన వెంటనే కేసీఆర్ కిట్లను ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అందజేస్తున్నారు తప్పితే వారికి నగదు ఇవ్వడం లేదు. దీంతో గర్బిణీలు, బాలింతలు వేలాది మంది కాళ్లు అరిగేలా ప్రభుత్వ ఆసుత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ పథకం 4 విడతల్లో ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని గర్బిణీలకు బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. గర్బిణీలు ఐదు నెలలలోపు రిజిష్టర్ చేసుకొని కనీసం రెండుసార్లు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకుంటే మొదటి విడత రూ.3 వేలు జమ చేస్తారు. అనంతరం పాప లేదా బాబు పుట్టిన తర్వాత మూడున్నర నెలల్లో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించిన తర్వాత, 9 నెలల్లో టీకాల అనంతరం విడతల వారీగా ఆర్థికసాయం అందజేస్తారు. అయితే రెండేళ్లుగా ప్రసవం తర్వాత కేసీఆర్ కిట్లు మాత్రమే అందజేస్తుండగా ఆర్థికసాయం ఇవ్వడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.



# మెడికల్ కళాశాల రహదారి పనులలో పురోగతి కల్పించాలి

మొదటి పేజీ తరువాయి...

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**

పనులలో నాణ్యతను పరిశీలించాలన్నారు. అదేవిధంగా మెడికల్ కళాశాల ప్లాంటేషన్ పరిశీలిస్తూ పనులను త్వరితగితన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట అధికారులు తనేశ్వర్, సూర్యనారాయణ, ప్రసన్నరాణి, తహశీల్దారు నాగభవాని, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ నియామకాల్లో మృత్యువాత పడ్డ రాజేందర్



**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 20:**
హన్మకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ మైదానంలో నిర్వహిస్తున్న పోలీస్ ఫిజికల్ టెస్ట్ కు హాజరై అస్వస్థతకు గురైన ములుగు జిల్లా పందికుంట శివారు శివ తండకు చెందిన బానోత్ రాజేందర్ 1600 మీటర్ల పరుగు పందెంలో పల్గొని గత శనివారం అశ్వస్తకు గురయ్యాడు. పోలీస్ అధికారులు తక్షణమే రాజేందర్ ను స్థానిక ఎంజీఎంలో మేరుగైన చికిత్స అందించే ప్రయత్నం చేయగా చికిత్స పొందుతూ దురదుష్ట శాత్తు మంగళవారం మృతి చెందాడు. ఎస్సైగా ఉద్యోగం పొంది కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండాలనుకున్న రాజేందర్ మృత్తి సన్నిహితుల్లో కుటుంబ సభ్యుల్లో విషాద చాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం వారి కుటుం బాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు సామాజిక వేత్తలు కోరుతున్నారు.

# పశుసంపదను రక్షించుకోవాలి



**దుగ్గొండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**
రైతులు పశు సంపదను రక్షించుకోవాలని ఎంపిటిసి పిండి కుమార స్వామి, సర్పంచ్ కొండెం రమాదేవి విజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో మంగళవారం విజయ డైరి వరంగల్ సహకారంతో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భ కోశ వ్యాది నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎదకు రాని చూడి కట్టని గర్భకోశ వ్యాది సోకిన పశువులకు చికిత్స నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సీజన్‌లో పశువులకు వ్యాదులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలను పశుసంపదను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం 110 పశువులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. రైతులకు పశువులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిరణ్, పశువైద్యాధికారులు శారధ, రామ్మోహన్, సురేష్, విజయ డైరి ఇంచార్జి మేనేజర్ రాజ్‌కుమార్, గోపాల మిత్ర సూపర్‌వైజర్ ఎండి. జహంగీర్, లవన్‌కుమార్, బుచ్చయ్య యాదవ్, ఎండి. అక్బర్, ఇస్మాయిల్, కుమారస్వామి, ప్రసాద్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారుల అరెస్ట్



**భూపాలపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**
భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 2 వద్ద మంగళవారం ఉదయం ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు సీఐ రాజిరెడ్డి ఆద్వర్యంలో ఎస్ఐ రామక్రిష్ణ మరియు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులను చెక్ చేయగా వారి వద్ద నుండి 955 గ్రాములు ఎండు గంజాయి లభ్యమైందని ఎస్ఐ తెలిపారు. వారిని విచారించగా అందులో ఒకరు నంగావత్ ప్రవీణ్ భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన వాడు కాగా రెండో వ్యక్తి సంగం వంశీ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్‌కు చెందిన వారి నుండి కేజీ గంజాయిని రూ. 20 వేలకు కొంటుండగా పట్టుకున్నామన్నారు. సంగం వంశీ కొన్ని రోజుల క్రితం కొత్తగూడెం భద్రాచలం అటవీ ప్రాంతం నుండి తక్కువ ధరకు రూ. 1000 గ్రాముల గంజాయిని కొనుక్కోని భూపాలపల్లి ప్రాంతంలో అమ్ముతున్న క్రమంలో పట్టుకోవటం జరిగిందని వివరించారు. అలాగే గంజాయి ఎవరైనా అమ్ముతున్నట్లు, త్రాగుతున్నట్లు తెలిస్తే భూపాలపల్లి సీఐ మొబైల్ నెంబర్ 8712658110కి గాని 100 డయల్ చేసి సమాచారం అందించాలని సీఐ రాజిరెడ్డి తెలిపారు.

# భవనాల మంజూరు అభివృద్ధికి నిదర్శనం

### -బిఆర్ఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి



**చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**
నూతన గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు మంజూరి కావడం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమని బిఆర్ఎస్ మండల కన్వీనర్ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వం మండలంలోని ఏడు నూతన గ్రామపంచాయతీలకు గాను ఒక్కో భవనానికి రూపాయలు 20లక్షలు మంజూరి చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీల్లో భాగంగానే సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు అవుతుందన్నారు. ఇప్పటికే జనాభ కలిగిన గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి పంచాయతి కార్య దర్శులను నియమించి నిధులు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. వీటికి పక్కా భవనాలు మంజూరి కావడం పట్ల ప్రజలు స్వాగతిస్తున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితోనే భవనాలు మంజూరి అయ్యాయన్నారు. ఇవే కాకుండా రానున్న రోజుల్లో గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు.

# జిల్లాలో ప్రథమ బహుమతి కొత్తకొండ విద్యార్థికీ



**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్20:**
జిల్లాలో ప్రథమ బహుమతి చిత్రలేఖనంలో పొందాడని కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సునీత రాణి తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయిలో చిత్రలేఖనంలో నోబుల్ బహుమతి గ్రహిత కైలేష్ సత్యార్ధి చేతుల మీదుగా జిల్లా ప్రథమ బహుమతి అందజేశారు. ప్రథమ బహుమతి విద్యార్థిని డ్రాయింగ్ టీచర్ ముంజల శ్రీకాంత్ పాఠశాల చైర్మన్ స్థానిక సర్పంచ్ దూడల ప్రమీల సంపత్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**
మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో బాదిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు తనవంతు సహకారం అందించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కళకొండ లక్ష్మణమూర్తి నాయినమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆధ్వర్యంలో బాదిత కుటుంబాన్ని పరామర్శించి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యంతో పాటు రూపాయలు 4500 వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చింత మహేందర్, సొసైటి వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, ఉపసర్పంచ్ కొనుకటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసిలో ప్రయాణం క్షేమం



**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
ఆర్టీసిసలో ప్రయాణం చేస్తే ప్రజలు క్షేమంగా గమ్యం చేరుకుంటారని అసిస్టెంట్ మేనేజర్ టిఎస్.రామయ్య అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో మంగళవారం నర్సంపేట ఆర్టీసి ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రైవేటు వాహనంలో ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరుగుతాయన్నారు. ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తే క్షేమంగా సురక్షితంగా వెళుతామన్నారు. ప్రజలు దూర ప్రాంతాలకు ప్రైవేటు వాహనంలో ఇబ్బందులకు గురవుతారన్నారు. ప్రతి ఒక్కరు ఆర్టీసిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింగరావు, ఏడిసి సోమ్లా, సిఆర్‌పి సముద్రాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది లీటర్ల గుడుంబా పట్టివేత : కేసు నమోదు

**చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త**
అక్రమంగా తరలిస్తున్న ఎనిమిది లీటర్ల గుడుంబాను మంగళవారం పట్టుకొని మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ తెలిపారు. తిరుమలాపురం గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన మహిళ బండి చిన్నక్క అనుమానస్పదంగా కనిపించిందని చెప్పారు. తనిఖీ చేయగా ఆమె వద్ద ఎనిమిది లీటర్ల గుడుంబా లభించగా స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ తెలిపారు.

పరకాల వార్త

## మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ఖాళీగా ఉన్న పోస్టులకు ధరఖాస్తు

*పర్వతగిరి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

పర్వతగిరి మోడల్ స్కూల్(టి.ఎస్.ఎం.ఎస్.పర్వతగిరి) బాలికల హాస్టల్ నందు ఖాళీగా ఉన్న పోస్టులలో తాత్కాలిక పద్ధతిలో పని చేయుటకు గాను పర్వతగిరి మండలానికి చెందిన 25 సం. నుండి 40 సం. మధ్య వయస్సు గల మహిళలు అర్హులు.కేర్ టేకర్ కమ్ వార్డెన్ పోస్టునకు డిగ్రీ(బీఏ,బీకమ్,బీఎస్సి)తో పాటు బీఈడీ అర్హత కలిగి ఉండాలన్నారు.హెడ్ కుక్ మరియు అసిస్టెంట్ కుక్ పోస్టులకు 7వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి వంట పనిలో అనుభవం కలిగి ఉండాలి.ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల డిసెంబర్ 24వ తేదీన శనివారం సాయంత్రం 4 గంటల వరకు టి.ఎస్.ఎం.ఎస్. తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల పర్వతగిరి హాస్టల్ నందు ఇంచార్జ్ వార్డెన్‌కి దరఖాస్తు అందజేయగలరని పర్వతగిరి మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ తెలియజేశారు.

## ఇంటింటికి సంక్షేమ ఫలం అందించడమే సీఎం కేసిఆర్ లక్ష్యం

*రాయపర్తి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



ఇంటింటికి సంక్షేమ ఫలం అందించే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి అనిమిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇటీవల వివాహము అయిన పోతిరెడ్డిపల్లి, వంకుడోతుతండా, గణేష్‌కుంటతండకు చెందిన గ్రామాలకు చెందిన లబ్ధి దారులు అయిన బానోతు మంజుల, లకావత్ యాకమ్మ, మునవత్ పద్మలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాన్యణలక్ష్మి పథకం నుండి మంజూరి అయిన 100116 ఒక లక్ష నూట పదహారు రూపాయల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని అన్నారు. జడ్పిటిసిటి రంగకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహనాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ కునుసోతు సరిత, సజ్జన్, ఉపసర్పంచ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాల సమావేశాలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

*రాయపర్తి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎంఎస్పి పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ కందికట్ల విజయ్‌మాదిగ అన్నారు. మంగళవారం ఎంఎస్పి మండల కోఆర్డినేటర్ వశకుమార్‌మాదిగ ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ మందకృష్ణ మాదిగ 27 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ పోరాటంలో గత ప్రభుత్వాలు మాదిగల ఓట్లను ఓటు బ్యాంకు చేసుకొని గద్దెనెక్కొ మాదిగలను మోసం చేస్తూనే నేడు బిజెపి ప్రభుత్వం కూడా అదే రీతిలో వ్యవహరిస్తుందని ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం జరుగుతున్న శీతాకాల పార్లమెమంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల నాయకులు కందికట్ల హరిబాబు, జెరిపోతుల నరేందర్, రాకేష్, కందికట్ల శ్రీనివాస్, గాదె వెంకన్న, వేల్పుల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డే సందర్భంగా పోటీలు

*కోల్‌బెల్ట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో మహిళలకు పలురకాల పోటీలు నిర్వహించారు. సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో సింగరేణి మహిళలు, పిల్లలు, కుటుంబ సభ్యులకు త్రోబాల్, టగ్ అఫ్ వార్, బాంబ్ ఇన్ సిటి, లేమన్ స్పూన్, దీపాలంకరణ ఫోటీలను సేవా అధ్యక్షురాలు బళ్లారి మాధవి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ క్రీడలలో గెలుపొందిన వారికి ఈనెల 23న జరిగే కార్యక్రమంలో బహుమతులను అందజేయటం జరుగుతుందని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్యాంప్రసాద్, జి రాజు, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సెక్రటరి లక్ష్మి పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డిజి విద్యార్థులకు సింగరేణి బహుమతులు

*భూపాలపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

సింగరేణి ఆద్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలకు చెందిన విద్యార్థులు బహుమతులను సాధించగా మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు బహుమతులను ప్రధానం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ, సింగరేణి సీఎండీ ఆదేశాల మేరకు వజ్రోత్సవ సప్తాహ వేడుకల్లో భాగంగా భూపాలపల్లి ఏరియాలో ఆగస్టు 27 నుండి నవంబర్ 11 వరకు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ డిజి పాఠశాలకు చెందిన జి సంజన ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి, కే అభినయ్ ద్వితీయ బహుమతి, విశ్వసాధన కన్సోలేషన్ బహుమతిని పొందారు. మంగళవారం జీఎం కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంకు పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారం అద్యక్షత వహించగా జీఎం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బి వెంకటయ్య, ఏజిఎం రామలింగం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శ్యాంప్రసాద్, ఎస్ఆర్ డిజి పాఠశాల ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్, ఉపాద్యాయులు కృష్ణచైతన్య పాల్గొన్నారు.

## గ్రామాలలో కుక్కల స్వైర విహారం

**-పట్టించుకోని గ్రామ పరిపాలకులు**

**-భయపడుతూ ప్రయాణం సాగింపు**

*రేగొండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



గ్రామాలలో ఎక్కడ చూసినా కుక్కలు స్వైర విహారం చేస్తూ గ్రామస్థులపై విరుచుకబడుతున్నాయని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఒక్కొక్క గ్రామానికి వందలాది కుక్కలకు పైబడే ఉన్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. కుక్కలు ద్విచక్ర వాహనదారులకు, బాటసారులకు, వాహనాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడి వాహనాలు బోల్తా పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందనీ, గ్రామంలో ఏఒక్క సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోకుండా ఉంటున్నారే తప్పా అనేకసార్లు గ్రామాలలో గ్రామ సర్పంచ్‌లకు మొరపెట్టుకున్న ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు. ఇటీవల నిజాంపల్లి గ్రామంలో రామాలయం గుడి ముందర కుక్కల దాడికి కాంగ్రెస్ సీనీయర్ నాయకులు లక్కర్స్ మల్లయ్య గాయపడి ఇబ్బందిని ఎదుర్కోంటున్నారని, ఇలా ప్రతి గ్రామంలో కూడా అనేక కుక్కలు వీధుల వెంట తిరుగుతూ కుక్కకాటుకు బలై పోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందరి వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు గ్రామంలో కుక్కలను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## బీజేపీ ప్రభుత్వం మాట నిలుపుకోవాలి..

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు20 ప్రభాతవార్త :*

అధికారంలోకి రాగానే వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం మాట నిలుపుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ డిమాండ్‌చేశారు. ఎస్సీ వర్గీకరణ కొరకు స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు మహాజన సోషలిస్టుపార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు మంగళవారం మద్దతు తెలుపుతూ దయాకర్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి చట్టబద్దత కల్పిస్తామని బీజేపీ ప్రభుత్వం మాయమాటలు చెప్పి ఎనిమిది సంవత్సరాలు గడిచినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపచేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దయాకర్ హెచ్చరించారు. ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగళ్లఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎంఎస్పీ మండల ఇన్‌చార్జి చాడ ఏలియా, హన్మకొండ, జనగామ జిల్లాలకో ఇన్‌చార్జిలు గంగపురం శ్రీనివాస్, జేరిపోతుల సుధాకర్, పాల్గొన్నారు.

## మానవతా ధృక్పధాన్ని చాటుకున్న ఎస్ఐ కృష్ణ ప్రసాద్

**-మతిస్థిమితం లేని వ్యక్తిని స్వగ్రామానికి చేరవేత**

*చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మండలకేంద్రంలో గత కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి సంచరిస్తున్న ఓ అభాగ్యుడిని ఎస్ఐ కృష్ణ ప్రసాద్ చేరదీశారు. టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన రమేష్‌గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. ప్రత్యేక వాహనంలో రమేష్‌ను అతని స్వగ్రామానికి తరలించారు. మతిస్థిమితం కోల్పోయిన రమేష్ రోడ్డుపై సంచరిస్తుండగా మహిళలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రమేష్‌ను ఎస్ఐ తరలించడంతో మహిళలు ఊపిరి పీల్చుకొని పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

*జూలూరుపాడు, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ప్రజాపంథ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జూలూరుపాడు మండలం అన్నారుపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుమ్మడి నర్సయ్య అధ్యక్షతన నర్విహజంచారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం రెండు కూడా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గాలికొదిలి ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాయల చంద్రశేఖర్, చంద్రా అరుణ, ముద్దా బిక్షం, జాటోత్ కృష్ణ, అమర్లపూడి రాము, ప్రభాకర్, గౌస్, బానోత్ ధర్మ పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ ముప్పు నుంచి సింగరేణిని రక్షించుకోవాలి

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

ప్రైవేటీకరణ ముప్పు నుంచి సింగరేణి సంస్థను రక్షించుకునేందుకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యదిర్శ వీరస్వామి పిలుపునిచ్చారు. కేరళ రాష్ట్రం అల్లపూజలో జరుగుతున్న ఏఐటీయూసీ జాతీయ మహాసభలకు కొత్తగూడెం ఏరియా నుంచి వర్కర్స్ యూనియన్ ప్రతినిధిగా పాల్గొని ఆయన మాట్లాడారు. జాతీయ మహాసభలో బొగ్గుగనుల ప్రైవేటీకరణ, 11వ వేతన ఒప్పందం జాప్యంపై సుధీర్ఘ చర్చ జరిగిందని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇతర ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు సుధీర్ఘ చరిత్ర ఉన్న సింగరేణి సంస్థను పరిగణలోకి తీసుకోకుండా అదానీ, అంబానీ లాంటి కార్పోరేట్లకు బొగ్గు బ్లాకులను కట్టబెడుతున్నాడని, దీన్ని సమిష్టిగా తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ తరపున ఏఐటీయూసీ జాతీయ మహాసభలకు వివిధ ఏరియాల రనుంచి 13 మంది ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు.

## మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థి ప్రతిభ

*పాల్వంచ, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్టులో పాల్వంచలోని బొల్లోరిగూడెం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి సందీప్ ప్రథమ బహుమతిని సేఆధజంచాడు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాల సత్తాని మరొకసారి రాష్ట్రస్థాయికి తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాజమొగిలి, ఉపాధ్యాయులు కరుణ, సిబ్బంది విద్యార్థి సందీప్‌ను సన్మానించారు.



# మానవ హక్కులుగా గుర్తించి ఎస్సీ వర్గీకరణ చేపట్టండి

**నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

మానవ హక్కులుగా గుర్తించి ఎస్సీ వర్గీకరణ చేపట్టండి అని కేంద్ర ప్రభుత్వాన్ని డిపిఎస్‌పిఎస్ మహిళా కన్వీనర్ వరంగల్ జిల్లా కవిత డిమాండ్ చేశారు. స్థానిక నర్సంపేటలో మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు ఒక్కరోజు ధర్నా యుద్ధ దీక్ష చేపట్టారు. దీక్షకు సభాధ్యక్షులుగా గుంపుల మాలతిలత, ఎం ఎస్ పి మహాజన మహిళా సంఘం టౌన్ అధ్యక్షురాలు సభ అధ్యక్షులు వహించగా ముఖ్య అతిథులుగా తళిత రత్న మంద కుమార్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ దళిత రత్న కళ్ళెపెల్లి ప్రణయదీప మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ దళితరత్న అందే రవి డిపిఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు తళితరత్న తడుగుల విజయ్ మాదిగ మహా జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గంలో కన్వీనర్ జనగాం రమేష్ డిపిఆర్‌పిఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కొండపల్లి లావణ్య మహాజన మహిళా సంఘం జిల్లా కన్వీనర్ వరంగల్ బాబు రాజు యాదవ్ విహెచ్‌పిఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేకర్ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ డిపిఎస్‌పిఎస్ మహిళా కన్వీనర్ వరంగల్ జిల్లా కవిత దీక్షను ఉద్ధేశించి మాట్లాడుతూ మానవ హక్కులుగా గుర్తించి ఎపస్సీ వర్గీకరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమ నార్మణాన్ని చేపడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఉద్యమం చేపడుతున్నామని అన్నారు. అణిచివేతక, అవమానం, అన్యాయాలను ,అంటరానితనాన్ని ఎదిరించి ఆత్మగౌరవ పథకం ఎగురవేసింది. కులం పేరు చెప్పుకోవడానికి అవమానంగా సిగ్గు పడుతున్న కులాలకు నేను మాదిగ గౌరవంగా చెప్పుకుంటుంది. కింది కులాలను ఒకటిగా ఏకం చేసి హక్కుల పోరాట పాఠాలు నేర్పికుల సంఘాలకు పురుడు పోసుకుంది. మాదిగ తత్వం అంటే మానవత్వం. అది పోరాడే తత్వం అని సమాజానికి ఎలుగెత్తి చాటింది. నాడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సాధించి పెట్టిన రిజర్వేషన్ ఫలాలను నూడు మందకృష్ణ మాదిగ కారు జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు సమాన వాటాగా అనుభవించుటకు ముందుకెళ్లాలని ఉద్యమాన్ని మొదలు పెట్టారు. ప్రస్తుతం జరుగుతున్న శీతకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో చట్టం తేవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మునిగే యాకోబు అంబేద్కర్ నగర అధ్యక్షులు, వేల్పుగొండ రాజు, నిరంజన్, శ్రీనివాస చారి, దామర సుధాకర్, పులి మమత, సింగం లలిత, ప్రమీల, ఉష, సంధ్య, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# మంజునాథ గోశాల ఆధ్వర్యంలో కోడెదూడల పంపిణీ

**నెక్కొండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

మంజునాథ గోశాల ఆధ్వర్యంలో మంగళవారం నెక్కొండ మండల పరిధిలోని మైబునాయక్ తండా రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా ఉచితంగా 10 మంది రైతులకు 20 కోడెదఉడలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ దేశానికి, రాష్ట్రానికి రైతు వెన్నుముక. అలాంటి రైతు వ్యవసాయ రంగంలో ఆదుకోవడం భరోసా కల్పించడం రైతుకు పశుసంపదను అందించడం కంటే ఒక గొప్ప సంపద లేదని రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ, మూత్రం ద్వారా సేంద్రీయ పద్దతిలో పంటలు పండించుకొని అధికమైన దిగుబడులు పొందవచ్చునని, ఫైస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నెలపే అందించిన వారమవుతామని ఆయన పిలుపునిచ్చారు. జనగామ జిల్లాలోని గాని ఉమ్మడి వరంగల్ జిల్లాలో కానీ తెలంగాణ రాష్ట్రంలో అనేక చోట్ల రైతులకు ఉచితంగా కోడెదూడలు పంపిణి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కములేకర అరవింద్, మరియు, వ్యాద్య, గజానాయక్, టగిరిజన ప్రజా సంఘ ఉపాధ్యక్షుడు పవన్, రాథోడ్, సేవాలాల్, మహారాజ్, ఉత్సాహ సమితి అధ్యక్షుడు ఇరుకొండ రాము, గోరక్ష దళ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నెక్కొండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

నెక్కొండ పట్టణ వాస్తవ్యులైనటువంటి గౌతమి నగర్ కాలనీకి చెందిన దొమ్మటి అయిలమ్మ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం స్వర్గస్తులైనారు. వారి మృతి పట్ల సంతాపం తెలిపి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకొని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన నెక్కొండ పిఎసిఎస్ ఛైర్మన్ మారం రాము, మరియు సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సోసైటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి, రవీందర్ రెడ్డి, వార్డు మెంబర్ మహమ్మద్ ఇమాంబి, బత్తిని యాకయ్య, బూరుగు బుచ్చయ్య, వనం యాకంతం, జుట్టుకొండ వేణుగోపాల్, మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అమీర్, టౌన్ యూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి రాజు, కోయ్యేడి శ్రీనివాస్, మహమ్మద్ వలి, కుమార్, యాదగిరి, వెంకటేష్, ప్రభాకర్, సతీష్, రమేష్, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలుగా జయముఖి విద్యార్థులు




**చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి కళాశాల విద్యార్థులు క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచారు. స్థానిక ఫార్మసి కళాశాల ఈ నెల 9 నుండి గ్యాలన్ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో హన్మకొండ వరంగల్ ఖమ్మం జిల్లాలకు చెందిన ఫార్మసి కళాశాలల నుండి 16 జట్లు పాల్గొన్నాయి. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జయముఖి, సెయింట్ పీటర్స్ ఫార్మసి కళాశాలలు పోటీ పడ్డాయి. ఈ పోటీల్లో జయముఖి ఫార్మసి కళాశాల క్రీడాకారులు మరోసారి తమ ప్రతిభను చాటుకొని ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొంది ట్రోఫిని అందుకున్నారు. అలాగే బాలికల విభాగంలో బాలాజీ కళాశాల క్రీడాకారులు, జయముఖి కళాశాలపై విజయాన్ని సాధించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విజేతలకు ట్రోఫితో పాటు బాలురకు రూపాయలు పదివేలు, బాలికల టీమ్‌కు రూపాయలు ఐదు వేల చొప్పున నగదును అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెకట్ల వీరేషం, అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు



**నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

పట్టణంలోని సిటిజన్ క్లబ్బు వేదిక ఆవరణంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం విశ్రాంతి ఉద్యోగ సంఘం నర్సంపేట యూనియన్ అధ్యక్షుడు కోడెం ఈశ్వరమూర్తి, ప్రధాన కార్యదర్శి గండి లింగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఎస్ సోమయ్య, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల లక్ష్మారెడ్డిలు పాల్గొనగా పెన్షనర్స్ డే పితామహుడు డీఎస్ నకరే చిత్రపటానికి జ్యోతి ప్రచురణ పాలు సమర్పించి మాట్లాడుతూ రిటైర్డ్ ప్రతి ఉద్యోగస్తులు తమ సమయం ఏర్పాటు చేసుకొని అనుభవాలను ఇతరులకు ఇతరులకు పంచుకోవడం, సమాజ శ్రేయస్సు గొప్ప గొప్ప పనుల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 17 1982 సంవత్సరంలో సుప్రీం కోర్టు తీర్పు ద్వారా పెన్షనర్లకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. కావున 17 డిసెంబర్ జాతీయ పెన్షనర్ డే దినోత్సవంగా ఏర్పాటు దినోత్సవంగా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు అధ్యక్షులు నల్ల మనోహర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, తాళ్లపెల్లి యాకయ్యతో పాటు కార్యవర్గ సభ్యులు రామగోని సుధాకర్, పి. శ్రీనివాస్‌రెడ్డి, ఐలుమల్లు, జి. నర్సయ్య, మాచర్ల అయిలుమల్లు, సక్కుబాయి, సరోజనలు పాల్గొన్నారు.

## గణిత ప్రతిభ పారవ పోటీల్లోసత్తా చాటిన విద్యార్థికి ప్రోత్సాహం



**చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

గణిత ప్రతిభ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థికి మాజీ ఆర్మిజవాన్ మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చింతకింది శివకృష్ణ తనవంతు సహకారాన్ని అందించారు. పాఠశాలకు చెందిన కాసాని గణేష్ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పారవ పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాల వద్ద మంగళవారం విద్యార్థిని అభినందించి తనవంతు సహాయంగా రూపాయలు మూడు వేలు అందించారు. విద్యార్థి ఈ నెల 27న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థులతో పాటు గైడ్ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్, గైడ్ ఉపాధ్యాయులు రమణారావు, శ్రీనివాస్, ఉమారాణి, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మమత తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ, ఆనంద, ఆత్మీయ సమ్మేళనం

*ఏటూర్‌నాగారం,డిసెంబర్ 20, ప్రభాతవార్త:*
స్థానిక జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ పాఠశాలలో 1985-1986 విద్యా సంవత్సరం పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం స్థానిక ఎంజే పంక్షన్‌హాలు నందు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్ల తరువాత బాల్య మిత్రులు అందరూ ఒకే వేధికపై కలవడం , ఒకే బడిలో చదువుకొని అల్లరి శ్రేష్టలు, తీపి జ్ఞాపకాలు నెమరువేసుకొని ఆత్మీయ పలకరింపులతో ఉత్సాహంగా గడిపిన మధుర క్షణాలు ఒకింత ఆనందోత్సాహాన్ని కలిగించాయి. అనంతరం చదువు నేర్పిన గురువులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి బొకేలు, మెమోంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి వారి జీవిత స్థితిగతులను, పిల్లలు వివిధ రంగాలలో స్థిరపడిన వివరాలను వేధికపై ఒకొక్కరు వివరించారు. అనంతరం విద్య నేర్పిన గురువులు కె.ఎస్ రావు, రామగోవిందం, కిషన్‌రావు, నర్సింహరాములు, దశరథంలు మాట్లాడుతూ తాము ఈ రోజు మీతో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమ పిల్లలతో పాటు మిమ్ములిన్ని కూడా తమ పిల్లలుగా భావించి విద్యా బుద్దులు నేర్పామని, మా విద్యార్థులు స్థిరపడి వారి పిల్లలు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని చెబుతుంటే మాకు చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. మీరు మాపై చూపిన ఆప్యాయతను మీ తల్లిదండ్రులపై కూడా చూపించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించి సహకరించిన వారిని అభినందించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి సహకరించిన పద్మజ ఫిలింస్ అధినేత, నిర్మాత అయిన సామా నర్సిరెడ్డి (ఎస్ఎన్ రెడ్డి)ని మిత్రులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు జాస్తి శ్రీకాంత్, తుమ్మ మల్లారెడ్డి, ఎ స్ఎన్ రెడ్డి, సర్వ వెంకయ్య, గౌరి శంకర్, ఆదినారాయణ, తాడూరి రఘు, సాంబయ్య, పతే మహ్మద్, మాదరి రామయ్య, అప్షర్ పాషా, కుమార స్వామి, నర్సింహాచారి, గఫార్, సత్యం, సురేష్, పల్నాటి కృష్ణ, మోహన్, రామచందర్, శ్రీనివాసరావు, వీరేశం, తిరుపతి, ఓంకార్, సుజాత, కమల, హైమావతి, శ్రీదేవి, హరి కుమారి, జయ, ప్రభావతి, రమాదేవి, ఉమాదేవి, చంద్రకళ, సుజాత రాణి తదిత౯రులు పాల్గొన్నారు.







# ములుగు వార్త

## మండల స్థాయి గణిత ప్రతిభా పోటీలు

**విద్యార్థులు రామానుజన్ స్ఫూర్తితో ఎదగాలి**

**గణితంలో మెళకువలను పెంపొందించుకోవాలి**

**స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ జనగాం బాబురావు**

**డిస్ట్రిక్ట్ రిసోర్స్‌పర్సన్,గంపోని పల్లె హెడ్మాష్టర్ చల్ల షర్మిల**

*వెంకటాపూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :*
విద్యార్థులు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తితో ముందుకు ఎదగాలని వెంకటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ జనగాం బాబురావు అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మంగళవారం వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుండి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విద్యార్థి



నీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవడంతో పాటుగా ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా స్థాయిలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జనగాం బాబురావు మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో మెళకువలను నేర్చుకొని తమ ప్రతిభను పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్ధులు మంచి క్రమశిక్షణతో చదువుకోవాలని ఆయన పేర్కొన్నారు. డీఆర్పీ, గంపోని పల్లె ప్రధానోపాధ్యాయురాలు చల్ల షర్మిల మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గణితంలో మంచి విజ్ఞానం పెంచుకొని మంచి భవిష్యత్తును పొందాలని అన్నారు. ఈ పోటీలలో సీనియర్ విభాగంలో టిఎస్ఎంఎస్ జవహర్ నగర్ కు చెందిన వి.హరీష్ మొదటి స్థానం, జూనియర్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఎస్. హర్షతేజ మొదటి స్థానం, సబ్ జూనియర్ విభాగంలో ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన ఎస్. నిత్య మొదటి స్థానం లో నిలిచారు. ఈ నెల 22 న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ కరుణాకర్, సీఆర్పీ కుమార్ పాడియా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు అవగాహనతో ధాన్యాన్ని మ్యాచర్ ద్వారా చూసుకోవాలి

**-తాడ్వాయి వ్యవసాయ అధికారిణి భవాని**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*
తాడ్వాయి మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు పరిశీలించారు. దామరవాయిని సందర్శించి మ్యాచ్ ద్వారా ఏర్పాటు చేసిన సమ్మక్కసారలమ్మ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో ఆరబోసిన ధాన్యాన్ని రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈవో భవాని మాట్లాడుతూ .. రైతులు తీసుకువచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఆవరణలో ఆరబోసి తేమ లేకుండా చేసుకని మ్యాచర్ ద్వారా పరీక్షించుకున్నట్లు అయితే రైతుల ధాన్యం మెరుగుపడేది తెలుస్తుందన్నారు. దీంతో ధాన్యం తూకం ఏ విదంగా వస్తుందో సులభ పద్ధతిలో తెలుస్తుందన్నారు. రైతులు ఎలాంటి లోటుపాట్లు అరమెరికలు ఉన్నా సమస్యను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహకులు, అధికారి దృష్టికి తెచ్చినట్లయితే విషయాన్ని అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ క్రమంలో రైతులందరూ అవగాహన చేసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్కసారలమ్మ కొనుగోలు కేంద్రం నిర్వహకులు, మోరె భిక్షపతి, రైతులు, అప్పాజీ తిరుపతి, రంజిత్‌కుమార్, చుట్టుపక్కల ఏరియాల పరిధి రైతులు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ విద్యార్థులకు అధార్ అప్డేట్

**పరిశీలించిన డిప్యూటి తహసీల్దార్ కిశోర్**

*వెంకటాపూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :*
మండలంలోని జవహర్ నగర్ కస్తూర్బా గాంధీ విదా ్యలయం లో 20



మంది విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్డెట్ చేయడం జరిగింది. ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ ఆధార్ సెంటర్ ఆపరేటర్ బ ద్రునాయక్ ప్రత్యేక డ్రైవ్ ద్వారా చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డిప్యూటి తహసీల్దార్ కిశోర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ దగ్ధం

*వెంకటాపూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :*
మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ దగ్ధమైంది. ఈ మేరకు ట్రాక్టర్ యజమాని దండెపల్లి రాహుల్ మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు రాహుల్ తెలిపిన వివరాల ప్రకారం., గ్రామ సమీపంలోని గుత్తికొండ రవికి చెందిన భూమిలో చదును చేస్తుండగా టిఎస్ 25 ఎఫ్ 7584 అనే నెంబర్ గల ట్రాక్టర్ లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ట్రాక్టర్ దిగి మంటలు ఆర్పేందుకు ప్రయత్నం చేస్తుండగా చుట్టుపక్కల రైతులు కూడా వచ్చి మంటలను ఆర్పేందుకు కృషి చేశారు. అప్పటికే ట్రాక్టర్ పాక్షికంగా దగ్దమైంది.



## ఉద్యోగ సాధనలో రాజేందర్ మృతి

**రాజేందర్ మరణం బాధాకరం**

**సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**

*ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :*
ములుగు మండలం పందికుంట గ్రామశివారులో శివతండాకు చెందిన



బానోతు రాజేందర్ పోలీసు ఎస్సై, కానిస్టేబుల్ ఈవెంట్స్ లో అస్వస్థతకు గురై మంగళవారం మరణించాడు. ఈ మేరకు ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి దహన సంస్కారాల కోసం సాయం అందించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## పీడిఎస్ బియ్యం పట్టివేత

*ఏటూర్‌నాగారం,డిసెంబర్ 20, ప్రభాతవార్త:*
మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో మహ్మద్ ఇస్మాయిల్ ఇంటి వద్ద 4. క్వింటాల 80 (10 బస్తాలు) బియ్యాన్ని మంగళవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేసు నమోదైన వారిలో మహ్మద్ ఇస్మాయిల్‌తో పాటు వరి కోల్ మహేష్, జాఫర్, మహ్మద్ ఉన్నట్లు తెలిపారు.



# నూతన పోలీస్ కమిషనర్‌కు స్వచ్ఛంద సంస్థల శుభాకాంక్షలు

**నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

నూతన పోలీస్ కమిషనర్‌కు స్వచ్ఛంద సంస్థలు శుభాకాంక్షలు తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఏవి రంగనాథ్ ఐ.పి.ఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఎఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేకర్, సేవక్ స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ఇంతకు ముందు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా పని చేసిన ఏవి రంగనాథ్ హైదరాబాద్ మహా సగర ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో సఫలి కృతుడయ్యారని, వారు ఎక్కడ పని చేసిన అక్కడి ప్రజల మన్నలలు పొందడం అభినందనీయమని స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు ప్రభా కర్, రాజశేకర్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఆర్ సంస్థ సభ్యుడు రాము సేవక్ పాల్గొన్నారు.



# పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి

**నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పలు అంశాలలో పట్టణాన్ని సుందరీకరణ చేసేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ అన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్‌ల సహకారంతో పట్టణాభివృద్ధికి ఎన్నో నిధులు తెచ్చారని ప్రస్తుతం రూపాయలు మూడు కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతుండగా మరో 15 కోట్ల రూపాయలు మంజూరి చేయించారని అన్నారు. ఇట్టి నిధులతో నర్సంపేట జయలక్ష్మి సెంటర్ నుంచి పాఖాల రోడ్డు ఇరు వైపులా డ్రైనేజి నిర్మాణం కోసం రూపాయలు 90లక్షలు ఆర్అండ్‌బి గెస్ట్‌మౌజ్ నుండి ఎంఎఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయులు రెండు కోట్లు అదేవిధంగా ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌజ్ నుంచి కెనాల్ (నెక్కొండరోడ్డు) వరకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం కోసం రూపాయలు 70లక్షలు స్థానిక మార్కెట్ నుంచి ఎంఎఆర్ ఫంక్షన్‌హాల్ వరకు డ్రైనేజి నిర్మాణం కోసం రూపాయలు కోటి 80లక్షలు వరంగల్ రోడ్డు నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం కోసం రూపాయలు కోటి 30లక్షలు మాదన్నపేట నుండి రెడ్డి ఫంక్షన్‌హాల్ వరకు డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు నాలు కోట్లు పాఖాల రోడ్డు నుండి మహబూబాబాద్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణం కొరకు రూపాయలు 60లక్షలు మున్సిపాలిటి కార్యాలయంలో కాన్షరెన్ హాల్ నిర్మాణం కొరకు రూపాయలు 70లక్షలు అదేవిధంగా ఆడిటోరియం బ్యాలెన్స్ పనుల నిర్మాణం కొరకు రూపాయలు కోటి 50లక్షలు కుమ్మరికుంట పార్కు అభివృద్ధి కొరకు కోటి 50లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఇట్టి పనులకు త్వరలో టెండర్లు పూర్తి చేస్తామని అదేవిధంగా రూపాయలు 30 కోట్లు మంజూరి చేయడానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు దార్ల రమాదేవి బానాల ఇందిరా, శ్రీదేవి, నాగిశెట్టి పద్మ ప్రసాద్, గందె శ్రీలత, రాంబాబు, రాజు, గోల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నిధులు మంజూరిపై హర్షం**



# చేనేత కార్మికులు సుస్థిరమైన ఆదాయంకు బాటలు వేసుకోవాలి..

## -జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్




**మహదేవపూర్(కాటారం), డిసెంబర్ 20, ప్రభాతవార్త**

చేనేత కార్మికులు పట్టు వస్త్రాల తయారీ, సేంద్రీయ రంగుల అద్దకంపై శిక్షణ గైకొని మార్కెటింగ్‌లో మెలకువలు నేర్చుకొని సుస్థిరమైన ఆదాయంనకు బాటలు వేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ టియస్ దివాకం కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని టస్సర్ కాలనీలో చేనేత కార్మికుల కమ్యూనిటీ హాల్‌లో ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు అధ్యక్షతన నాబార్డ్ సహకారంతో చేనేత కార్మికులకు పట్టుచీరల తయారీపై రసాయన పదార్థాలు వినియోగించకుండా సేంద్రీయ పదార్థాలు వినియోగించకుండా సేంద్రీయ పద్ధతులను వినియోగించి చీరలకు రంగులు అద్దడంపై చేనేత కార్మికులకు శిక్షణను ఇచ్చినట్లు వారు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ టియస్ దివాకర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొమ్మిది లక్షలతో రెండు గదులను నిర్మించుటకు, చేనేత కార్మికుల మిషనరీలను అమర్చుటకు మంజూరు జరిగినందున భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి రాణిబాయి -రామారావు, జెడ్పీటీసీ గుడాల అరుణ, సర్పంచ్ శ్రీపతి బాపు, జిల్లా ఛీఫ్ ప్లానింగ్ అధికారి శామ్యూల్, సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి, ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తాసీల్దార్ శ్రీనివాస్, మండల సెరికల్చర్ అధికారి సమ్మయ్య, నాబార్డ్ అధికారులు,పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలి



**-పోచమ్మమైదాన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని బీఆర్ఎస్‌కేవి హామాలీ యూనియన్ డిమాండ్ పండ్లమార్కెట్ హమాలీ రేట్లను పెంచాలని హమాలీ పండ్ల మార్కెట్ హమాలీ యూనియన్ (బీఆర్ఎస్‌కే వి అనుబంధం) ఆధ్వర్యంలో పండ్ల వ్యాపారుల సంఘం నాయకులు వెల్ది సాంబయ్యకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షులు బోగి సురేష్ పండ్ల మార్కెట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరల దృష్ట్యా హమాలీ రేట్లును పెంచాలని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచేందుకు జరిగే చర్చలను ముగించి యాజమాన్యం త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పండ్ల మార్కెట్ హమాలీ యూనియన్ నాయకులు రాజయ్య, రాములు, సత్యం రాము, రాజేశ్వర్ రావు, ప్రభాకర్, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమీషనర్లతో వీడియోకాన్ఫరెన్స్

## -సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

ప్రతి శుక్రవారం హరిత శుక్రవారం నిర్వహించాలని సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమీషనర్‌లు అధికారులతో మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి మున్సిపాలిటీలకు సంబంధించిన టెన్ పాయింట్స్ ప్రోగ్రామ్స్ పై సమర్థవంతంగా నిర్వహించుటకు ఆయన తగు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బల్దియా ప్రధాన కార్యాలయం నుంచి నగర కమీషనర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం హరిత శుక్రవార కార్యక్రమాన్ని చేపట్టి నర్సరీలు, మొక్కల నిర్వహణ ట్రీగార్డుల ఏర్పాటుతో పాటు మొక్కలకు నీరు పోయాలన్నారు. పచ్చదనానికి 10% గ్రీన్ బడ్జెట్‌ను ఖచ్చితంగా వినియోగించాలని తెలిపారు. టీఎస్‌బీపాస్‌లో గృహనిర్మాణాల మంజూరు దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా పరిష్కరించాలని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో ఉత్తమ ర్యాంక్ సాధించుటకు కృషి నిర్దేశించిన పారామీటర్లు పూర్తి చేయాలన్నారు. డంపింగ్ యార్డ వద్ద చెత్తను కాల్చకూడదన్నారు. బస్తీ దవాఖానాలు, సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు, వైకంఠ దామాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ కమీషనర్లు అనిసుర్ రషీద్, శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, సిటీ ప్లానర్ వెంకన్న, సీఎంహెచ్ఓ జ్ఞానేశ్వర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, ఈఈ సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై కానిస్టేబుల్ ఈవెంట్స్‌లో లాంగ్ జంప్ వ్యత్యాసం తగ్గించాలి

## -బీఎస్పీ తూర్పు మహిళా కన్వీనర్ సోమలక్ష్మీ



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

ప్రభుత్వం చేపట్టిన సబ్‌ఇన్స్పెక్టర్, కానిసే ‌బుల్ అభ్యర్థుల నియమకాల్లో భాగంగా నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షల్లో కఠినంగా వ్యవహరిస్తున్నారని బీఎస్పీ పార్టీ వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్ సోమలక్ష్మి ఆరోపించారు. తెలంగాణలో లాంగ్ జంప్ 3.8 మీటర్ల నుంచి 4 మీటర్లకు పెంచారని షాట్‌పుట్ 5.6 మీటర్ల నుంచి 6 మీటర్లు పెంచారని దీంతో అభ్యర్థులు తీవ్ర అవస్థలకు గురవుతూ నష్టపోతున్నారన్నారు. మంగళవారం లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ ఆర్మీలో కూడా లాంగ్‌జంప్ 4 మీటర్లు లేదని ఖచ్చితంగా కేవలం ఎక్కువ మంది హాజరు కాకూడదనే ఇలాంటివి చేస్తున్నారని ఎత్తు కొలిచే సందర్భంలో సాంకేతిక లోపంతో అభ్యర్థులు నష్టపోతున్నారని మాన్యువల్‌గానే ఎత్తును కొలవాలని కమ్యూనికేషన్, ఎక్సైజ్ అభ్యర్థులు కూడా 3 ఈవెంట్స్ తప్పనిసరి చేయడం అనేది దారుణం అని ఆమె ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ అంశాలపై సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లిన వారిని అరెస్టు చేయడమేంటని సోమలక్ష్మి ప్రశ్నించారు. సీఎం కేసీఆర్, హోంమినిస్టర్ వెంటనే స్పందించి అభ్యర్థులందరికీ న్యాయం జరిగేలా జంప్‌ను 3.8మీటర్లు పరిగణలోకి తీసుకోవాలని షాట్‌పుట్ లైన్ మీదపడినా క్వాలీఫై చేయాలని అలాగే 3 ఈవెంట్స్ తప్పనిసరి అనే విషయాన్ని మళ్లీ ఆలోచించాలని సూచించారు.

# వరంగల్ వార్త

## కార్మిక శిక్షణ తరగతుల్లో సంఘ దిశ దిశ నిర్ధేశం చేసిన కామల్ల

**◆భవన నిర్మాణ కార్మికులకు జీవనమే కష్టంగా మారుతుంది ◆కార్మికుల సంక్షేమం కోసమే బి.ఎన్.ఆర్.కె.ఎస్ ఏర్పాటు ◆వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న**



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 20:** పొంద్దత పని చేసి అలిసి పోయిన తనువు కోసమే కాక కుటుంబం కోసం బుక్కెడు బువ్వను కూడ తృప్తిగా ఇవ్వలేని నిర్మాణ రంగా కార్మికుల బతుకులను చూసి తల్లడిల్లి తన తనువునే త్యాగం చేస్తూ కార్మికుల హక్కుల కోసం సంక్షేమ పథకాల సాధన లక్ష్యం కోసం ఒక బలమైన సంఘ నిర్మాణం చేసి దాదాపు ఇరవై సంత్సరాల నుండి నిరంతరం శ్రమిస్తూ కార్మికుల నే కాదు కార్మిక కుటుంబలను బాధల నుండి బతుకులను దూరం చేయాలంటే బలమైన సంఘ మే కాదు సంఘ కోసం నడుస్తున్న నాయక వ్యవస్థ లో కూడ మార్పు తీసుకువచ్చి అక్రమ అసమర్ధత లేని ఒక బలమైన సంఘంతో పాటు మంచి లక్షణాలతో కూడిన నాయక వ్యవస్థను రూపొందించాలనే ఆలోచనలో బాంగగా ముందుకు సాగుతున్న వ్యక్తి బి.ఎన్.ఆర్.కె.ఎస్ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు శ్రమ శక్తి అవార్డ్ గ్రహిత కామల్ల అయిలన్న. అందులో బాగంగానే ఒక బలమైన నాయకత్వ వ్యవస్థ తో కూడిన సంఘం సేహ పూరీ కాలనీ లో నిర్వహించారు. శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ కార్మికుల ఐక్యత, మంచి లక్షణాలు, లక్ష్యంతో కూడిన నామకత్వం, సంఘ బలోపేతం, సంక్షేమ పథకాల పెంపు వాటి సాధనతో పాటు బి.ఎన్.ఆర్.ఎ.ఎస్ సంఘం మొక్క దిశ దశ నిర్దేశం చేస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అనాయ్యం చేస్తూ, కార్మిక చట్టాల హక్కులను కూని చేస్తూ, ఆన్లైన్ విధానంతో అసలైన కార్మికులకు కాకుండా దొంగలకు దోచి పెడుతున్నారని అన్నారు. కాబట్టి వీటి అన్నిటి పై పోరు చేస్తూ సంఘాలతో పని లేకుండ ముందుకు పోవాలని కార్మికులకు సూచించారని జిల్లా కార్మిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హన్మకొండ నుండి రాష్ట్ర కార్యదర్శి, హన్మకొండ ఇంచార్జి పంకెర్ల కుమాంస్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వరంగల్ ఇంచార్జి వేములకొండ సంపత్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ పటేల్ పాల్గొన్నామని తెలిపారు.

## ఎమ్మెల్యే చల్లాను కలిసిన రేషన్ డీలర్లు



**నడికూడ,ప్రభాతవార్త:** పరకాల డివిజన్ పరిదిలోని రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పరకాల,నడికూడ,ఆత్మకూర్,దామెర,శాయంపేట మండలాల డీలర్లు మంగళవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎం,ఎల్.ఎస్ పాయింట్ పరిదిలో సన్న బియ్యం రావడం లేదని,అలాగే గోదాంలో హమాలీల సమస్య మరియు డీలర్లకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని కోరారు.ఎమ్మెల్యే తక్షణమే స్పందించి జేసితో ఫోన్ మాట్లాడి పరకాల డివిజన్ పరిదిలోని గోదాంలకు సన్న బియ్యం పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్‌ని కోరారు.అలాగే డబుల్ బెడ్‌రూమ్‌లు ఉగాది తర్వాత మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో పరకాల మండలాద్యక్షులు చందుపట్ల రాజేందర్‌రెడ్డి,ఆత్మకూర్ మండలాద్యక్షులు వంగర వాణి రామరాజు,శాయంపేట మండలాద్యక్షులు సామల మల్లయ్య,దామెర మండలాద్యక్షులు గుజేల ప్రేమరావు,నడికూడ మండలాద్యక్షులు గడ్డం సర్వేశం మరియు 5 మండలాల డీలర్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం కాయం



**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 20:** హసన్‌పర్తి మండలం లోని 66వ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో ముఖ్య కార్య కర్తల సమావేశంలో ఏర్పా టు చేయడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు రావు పద్మ హజరై మాట్లాడుతూ తెరాస నాయకుల నిరంకుశ పాలనలో ఈ రాష్ట్రం నాషనమై పోతుందని బి.ఆర్.ఎస్ పార్టీ అక్రమాలకు అన్యాయాలకు పాల్పడుతుందని ప్రజలకు అండాగ నిలిచే ఏకైక పార్టీ బిజెపి అని ప్రజలు సంపూర్ణంగా బిజెపి ని విశ్వసిస్తున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త బిజెపి సంస్ధాగత అభివృద్దికి కృషి చేయాలని నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురావెయ్యడమే లక్ష్యంగా ప్రతి నిమోజకవర్గంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పర్యటన ఉటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ సభ్యులు వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు హరి శంకర్, మాజీ వార్డ్ మెంబర్ తాళ్ల రమేష్, బి.జే.వై. ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యామ్, డివిజన్ ఉపాధ్యా క్షులు వేల్పుల చిన్నరమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, సీనియర్ నాయకులు అశోక్, దాసరి రాజు, దాది మధు, డివిజన్ కార్యదర్శులు ఇమ్మడి కరుణాకర్, తిరుపతి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నిశాంత్, మైనార్టిడివిజన్ అధ్యక్షులు అమీర్, కుంభార్కర్ సాయికిరన్, రఘుపతి, వేణు, కందుకూరి శ్రీకాంత్, వినయ్, సన్నీ, డున్ను, పాల్గొన్నారు.

## నర్సరీ నీ సందర్శించిన ఎంపీడీవో భాస్కర్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 20:** మేజర్ గ్రామ పంచాయితీ ముల్కనూర్ పరిధిలోని నర్సరీని ఎంపీడీవో ఎల్ భాస్కర్ సందర్శించారు. మంగళవారం రోజున నర్సరీని సందర్శించిన అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిధిలోని 22 గ్రామసంచాయితీలో నర్సరీ లో ఫలాపుష్ప ఔషధ ప్రతి గ్రామ పంచాయతీ 9మొక్కలు నర్సరీ నుండి పంపిణి చేయగా మొత్తం మండల పరిధిలోని గ్రామాల నుండి 2 లక్షల పైన నర్సింలు ఉత్పత్తి చేయడానికి మట్టి సంచుల్లో విత్తనాలు నాటి సిద్ధం చేస్తున్నామని అన్నారు. నర్సరీ ఏర్పాటు పనులపై స్పందించి సర్పంచ్ మాడుగుల కొమురయ్యను పంచాయతీ సెక్రటరీ పూర్ణచందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వంగ కృష్ణ పంచాయతీ సిబ్బంది మాడుగుల బాబన్న రుద్రయ్య చిట్కూరు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగుర్ల పరామర్శ



**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడలోని వార్డు మెంబర్ తోర్నె లక్ష్మి కుమారుడు అనిల్ అనారోగ్యంతో బాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హస్పిటల్‌కు వెళ్ళి అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నాడు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరినట్లు తెలిపారు.వె ంకన్నతో పాటు శివాజి,లోకటి నగేష్,రాజు, శ్రీనివాస్ ఉన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేస్తాం

**◆అబివృద్ధి పేరుతో మాయ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు**
**◆రాష్ట్రంలో ఏం అబివృద్ధి చేశారని కేంద్ర రాజాకీయల్లోకి వెళ్లడం హస్యాస్పదం**
**◆ కుసుమ సతీష్ బాబు**



**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 20:** వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని డివిజన్ సమస్యలపై పార్టీని నిలదీస్తామని ప్రజలను కలుపుకొని పోరాటం చేస్తామని కుసుమ సతీష్ బాబు అన్నారు. మంగళవారం 29వ డివిజన్ ఎస్సీ కాలనీలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మాదాసు రాజు, జిల్లా కోశాదికారి పగడాల రాజ్ కుమార్, రజక సెల్ కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, స్థానిక నాయకులతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చుచేశామని గొప్పలు చెప్పుకునే తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రజలపై ఉన్న చిత్త శుద్ది రోడ్లు నాళాలు గుంతలు మయం చూస్తేనే తెలుస్తుందని అన్నారు. అభివృద్ది పేపర్ల పైన మాటలతోనూ కాదని రాష్ట్ర ప్రభు త్వం నిధులతో ఖర్చు చేసిన పనులను ప్రజల ముందు ఉంచాలని, కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్దిచేసి గొప్పలు చెప్పుకోకూడదని హితువు పలికారు. ఒక్క సారి వరంగల్ తూర్పు లోని లోతట్టు ప్రాంతాలు ఎస్సీ ఎస్టీ కాలనీలో పర్యటిస్తే అభివృద్ది ఏ పాటు జరిగిందో డివిజన్ ప్రజలు కాలనీవాసులు చెబుతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీపై ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని గత రెండు సార్లు అధికారంలోకి వచ్చినా తెలంగాణ ప్రజలకు అప్పులు, నిరుద్యోగం, దారిద్ర్యం తప్పా ఒరిగింది ఏమీ లేదని అన్నారు. కేసీఆర్ కుటుంబం అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు దోచుకొని దాచు కోవడానికి, కబ్జాలు చేయడానికి సరిపోయిందని ఎద్దేవా చేశారు. రాన్నున అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్దిని అధిక మెజా రిటితో గెలిపించి తూర్పు అభివృద్దికి తోడుపడగలరని నగర ప్రజలను కాలనీవాసులను కోరారు. ఈ కార్యక్రమంలో మైధం గణేష్, చైరం సతీష్, విజయ్ కాలనీ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## కార్యకర్తలు అధైర్య పడాల్సిన పని లేదు



**హసన్‌పర్తి ప్రహాతవార్త డిసెంబర్ 20:** కార్యకర్తలు నాయకులు అధికార పార్టీ ఆగడాలకు భయపడాల్సి న పనిలేదను ఎవరూ అధైర్య పడాల్సి న అవసరం లేదని వర్దన్న పేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. మంగళవారం బిజెపి హసన్‌పర్తి ఇందిరా కాలనీ స్దానికులు భారతీయ జనతా పార్టీ నాయకులు ఇమ్మడి యుగంధర్ నూతన గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికార పార్టీ అంఘబలం అర్ధబలం ప్రయోగిస్తుందని అందుకు ఎవరూ చింతించాల్సి న అవసరం లేదన్నారు. రాష్ట్ర బిజెపి మీ వెంట అందని తేగాంపుతోనే నియోజక వర్గంలో పార్టీ అధికారం లోకి వస్తుందని తెలిపారు. డివిజన్ కార్యకర్తలకు నాయకులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా వారికి ధైర్యాని తెలిపాడు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ శివకుమార్, పాల్గొన్నారు.




## రోడ్డుప్రమాదంలో డీలర్ రామస్వామి మృతి

**బచ్చన్నపేట, డిసెంబరు20 ప్రభాతవార్త :**

గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఒకరు మృతిచెందిన సంఘటన బచ్చన్నపేట మండలం బండనాగారం-కొద్వటూరు గ్రామాల మధ్య మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బచ్చన్నపేట మండలం కొద్వటూరు గ్రామానికిచెందిన మినలాపురం రామస్వామి(67) బండనాగారం గ్రామానికి వెళ్లి కొద్వటూరుకు వస్తుండగా సబ్‌స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయన కొద్వటూరు గ్రామంలో రేషన్ డీలర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ప్రస్తుతం రేషన్‌డీలర్ మండల అధ్యక్షుడిగా ఉన్నాడు. రామస్వామి మృతిచెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతుడు రామస్వామికి భార్య ఆగలక్ష్మీ ఉన్నారు. సంఘటన స్థలానికి ఎస్ఐ నవీన్‌కుమార్ చేరుకుని మృతుడిని పోస్టు మార్టం నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఫిర్యాదు ఇస్తే కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఆయన తలెఇపారు. అలాగే గుర్తు తెలియని వాహనాన్ని సీసీకెమెరాల్లో పరిశీలించి వాహనాన్ని పట్టుకునేలా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

## సమాజంలో భక్తిభావం మానవతా విలువలను పెంపొందించుకోవాలి

**రఘునాథపల్లి, డిసెంబరు20 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి సమాజాన్ని జాగృతం చేసి సన్మార్గం వైపు నడిపించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా శ్రీరామచంద్రమూర్తి ప్రభువు యొక్క



విజయోత్సవ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు కూకట్‌పల్లి ఇస్కాన్ అధ్యక్షుడు శ్రీ మహాశృంగదాస్ ప్రభు తెలిపారు. మండలకేంద్రంలో మంగళవారం ఆర్య వైశ్య భవన్ నుంచి కొనసాగిన ఈ రథయాత్రకు గ్రామంలో మహిళలు హార తులతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా రథయాత్ర నిర్వాహకులు మాట్లాడుతూ సమాజంలో భక్తి భావాన్ని మానవతా విలువలను పొందే ందుకు తమవంతు కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈనెల 18న జనగా మలోని బాణాపురం వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి మొదలైన ఈ యాత్ర 45రోజులపాటు 2500కిలోమీటర్లు కొనసాగే ఈ పాదయాత్ర భజనలు, కీర్తనలు చేస్తూ దైవం యొక్క విశిష్టతను ప్రజలకు తెలియ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోజనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్య క్షుడు పోకల శివకుమార్, శ్యామ్‌శెట్టి శంకరయ్య, బచ్చు చిరంజీవులు, గురు స్వామి పుల్లూరి నర్సింహులు, తుమ్మలపల్లి సోమేశ్వర్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దీక్ష

**పాలకుర్తి, డిసెంబరు20 ప్రభాతవార్త :**

పార్లమెంట్ సమావేవాలలో ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలని మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరిపెల్లి యాదగిరిస్వామి, జిల్లా మాజీ అధ్యక్షులు ఎడవల్లి సోమశేఖర్ హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏబీసీడీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ దీక్షా శిబిరంలో గాదరి యాదగిరి, రవి, ఐలయ్య, బి.హేము తదితరులు పాల్గొన్నారు.

## బృహత్ పల్లెప్రకృతి వనం పనులు వేగంగా పూర్తిచేయాలి

### -అదను కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

బృహత్ పల్లె ప్రకృతి పనులు వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్నారు. మంగళవారం జనగామ పట్టణం, చంపక్‌హిల్స్, డంపింగ్‌యార్డు పక్కన ఏర్పాటు చేయబోయే బృహత్ పల్లెప్రకృతివనం పనులను సందర్శించి ఏబీసీ సెంటర్ పనుల గురించి వివరాలు సంబంధించిన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా బృహత్ పల్లెప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. జిల్లాకు కేటాయించిన ఈ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఆయన నర్మెట మండలం బొమ్మకూరు గ్రామంలో మన ఊరు మనబడి పనులను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి,



విద్యాబోధన అంశాల గురించి ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన సమయంలో మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలని గ్రామాల్లో పాఠశాలలు అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని, నర్సరీలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాల నిర్వహణ పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తరిగొప్పుల మండలం, పోతారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనులు, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ జనన, మరణ రిజిష్టర్లు, తనిఖీచేసి ఇంటిపన్ను, నల్లపన్ను, వసూళ్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన సమయంలో షెడ్యూల ప్రకారం గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తిచేయాలని గ్రామాల పచ్చదనం, పరిశుభ్రత హరితహారంకు సంబంధించిన ఏర్పాట్లు బ్యాగ్ ఫిల్లింగ్స్, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, బృహత్ పల్లెప్రకృతి వనాలు, గ్రామాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రత తదితర కార్యక్రమాలు గ్రామపంచాయీ సిబ్బంది నిర్వహించాలని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి వారికి అందిస్తున్న పోషకాహారల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్ జె.రజిత, డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి, మన ఊరు మనబడి ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీవర్గీకరణ బిల్లుపెట్టి చట్టబద్ధత కల్పించాలి

**జనగామ టౌన్, డిసెంబరు20 ప్రభాతవార్త :**

ఎస్సీ వర్గీకరణకు ముప్పై ఏళ్లుగా బీజేపీ మద్దతు ప్రకటిస్తూ నేడు వర్గీకరణ సమస్యను పరిష్కరించే సంపూర్ణ అధికారం కలిగి ఉండి కూడా ఎనిమిదేళ్లుగా మాదిగలను నమ్మించి కొండంత నమ్మకం పెట్టుకున సమాజానికి సమ్మకద్రోహం తలపెట్టిన బీజేపీని రాజకీయంగానే భూస్థాపితం చేసేలా పోరాటం ద్వారా తేల్చుకోవాలని కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ నాయకులు చెంచారపు శ్రీనివాస్, జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలో మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్‌చేస్తూ మహాదీక్షను చేపట్టారు. ఈ దీక్షకు ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి ఇనుముల నర్సయ్య మాదిగ అధ్యక్షత వహించగా జనగామ నియోజకవర్గ నాయకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జనగామ జేఏసీ కన్వీనర్ మంగళంపల్లిరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ తో ముఖ్యఅతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం మెడలు వంచేందుకు మాదిగ ప్రజలంతా మరోపోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ చేస్తారా మోసగాళ్లుగా చరిత్ర ఎక్కుతారో తేల్చుకోవాలని అందులో భాగంగా పోరాటాన్ని ఉధృతం చేయడంకోసం అన్ని నియోజకవర్గాల్లో మహాదీక్షలను, ఎల్లుండి జిల్లాకేంద్రంలో మహాదీక్షలు, అనంతరం కలెక్టరేట్‌ల ముట్టడిలతో పోరాటాలుకొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు నిర్మాల భాస్కర్, గవ్వల రవి, కాంతి చరణ్, అల్వాల రాజు, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, ఎంఎస్ఎఫ్ నాయకులు అల్వాల రాజేష్, గద్దం హరిప్రసాద్, భానుప్రసాద్ తదితరులుపాల్గొన్నారు.




## బీఆర్ఎస్‌పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు20 ప్రభాతవార్త :**

మండలంలోని ఇప్పగూడెం గ్రామ ఎంపీటీసీ2 నెలమంచ శైలజ అజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో రంగరాయగూడెం, అక్కపెల్లి గూడెం గ్రామాలకు చెందిన 300మంది కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల నుంచి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేరారు. ఈసందర్భంగా బీఆర్ఎస్‌పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలను సర్వతోముఖాభివృద్ధి చేయడానికి చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులైన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరినందున వారిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి స్థాయి తగ్గకుండా బీఆర్ఎస్‌పార్టీలో సముచిత స్థానం కల్పించడమే కాకుండా రంగరాయగూడెం, అక్కపెల్లి గూడెం గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. తనను నమ్మి వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌పార్టీలో చేరిన ఏ ఒక్కరిని విస్మరించకుండా సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఇప్పగూడెం గ్రామశాఖ అధ్యక్షులు జులుకుంట్లరాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ జిల్లానాయకులు తోట వెంకన్న, రంగరాయగూడెం గ్రామశాఖ అధ్యక్షులు సురేష్, అక్కపెల్లి గూడెం గ్రామశాఖ అధ్యక్షులు యార రమేస్, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.



## పబ్లిక్ రిలేషన్‌ఆఫీసర్ ఫర్ పొలిటికల్ ఎఫైర్స్‌గా మహేందర్‌రెడ్డి

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు20 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలోని జఫర్‌గడ్ మండలం మాజీ అధ్యక్షులు, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పబ్లిక్‌రిలేషన్ ఆఫీసర్ ఫర్ పొలిటికల్ ఎఫైర్స్‌గా నియమించిన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో తు.చ. తప్పకుండా నిర్వర్తిస్తూ ఎమ్మెల్యే ఆదేశానుసారం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు చేరేవిధంగా ఎల్లవేళలా ప్రయత్నిస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ ఐదవసారి డాక్టర్ టి.రాజయ్య ఎమ్మెల్యేగా గెలుపుకోసం కష్టపడి అందరిని కలుపుకుని పనిచేస్తానని తెలియచేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటానని మహేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, రఘునాథపల్లి సరపంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, జిల్లా నాయకులు ఆకుల కుమార్, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

# ఉపాధ్యాయులు పిల్లల ప్రగతి కోసం కృషి చేయాలి

**-కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ ఆఫీసర్ మీస రాజమల్లయ్య**

*కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో మంగళవారం ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో పిల్లల సామర్థ్యాలు పెంపొందించే ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు చేసిన మూల్యంకానికి ఉపాధ్యాయులందరూ సూచనలు చేశారు. ఇప్పటి వరకు జరిగిన ఎఫ్ఎల్ఎన్ ప్రగతిని అందరూ హెచ్ఎంలు సమర్పించారు. ఇందులో



భాగంగా ఉపాధ్యాయులు మోడల్ లెసన్ వివిధ కృత్యాల ద్వారా బోధించడం జరిగింది. పిల్లల యొక్క సామర్థ్యాలు పెంపొందించే విధంగా బోధన ఉండాలని, ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్లో విద్యార్థుల సామర్థ్యం సాధించడానికి చాలా కృషి చేస్తున్నారని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ ఆఫీసర్ మీస రాజమల్లయ్య తెలిపారు. టిఎల్ఎం ఉపయోగించి పిల్లలు సరియైన బోధన చేస్తున్నారని, పిల్లల ప్రగతి కూడా చాలా వరకు మెరుగుపడిందని, ఇంకా ఉపాధ్యాయులు పిల్లల ప్రగతి కోసం మరింత కృషి చేయాలని, అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ తొలిమెట్టు విజయవంతంగా బోధన చేస్తున్నారని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ ఆఫీసర్ మీస రాజమల్లయ్య పేర్కొన్నారు. మండల విద్యాధికారి దేవా ఉపాధ్యాయులకు తగు సూచనలను ఇచ్చారు. ఈసమావేశంలో ఆర్పీలు రఘునందన్, సురేష్, సత్యం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు మోహన్ సింగ్, సనత్ కుమార్, గణపతి నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బై బాక్ విధానంపై రైతులకు అవగాహన

*కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని చింతకాని రైతు వేదికలో తెలంగాణ సీడ్స్ కార్పోరేషన్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ రఘు జనుము సాగు గురించి, బై బాక్ విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అదేవిధంగా వరి మాగాని యందు నీటి వసతులు లేని రైతులు ఇటువంటి ఆరుతడి పంటలు సాగుచేసి ఆదాయంను పొందవచ్చని తెలియజేశారు. ఎవరైన రైతులు నాణ్యమైన విత్తనాలు వరి, పెసర, మినుము, నువ్వులు, జనుము కావాల్సిన రైతులు తెలంగాణ సీడ్స్ కార్పోరేషన్ను సంప్రదించగలరని కోరారు. ఈకార్యక్రమంలో చింతకాని యంపిటీసీ ఉడముల విజయ రెడ్డి, ఉపసర్పంచ్ సంతోష్, మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారిణీ ఎల్.దివ్య జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## టీపీసీసీ మహిళా కార్యదర్శి సుగుణకు ఘన సన్మానం

*కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కార్యదర్శిగా నియామకమైన మాజీ జెడ్పీటీసీ అంగోత్ సుగుణను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మహిళలు, నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అంకుషాపూర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దుర్గం చిన్నక్క, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కర్క ఉమాశంకర్, యూత్ అధ్యక్షుడు మోత్క మహేష్, గ్రామ అధ్యక్షుడు గోగు సమ్మయ్య, మహిళా కార్యకర్తలు జాడీ సుశీల, పక్కల మణెమ్మ, ఇనుగుల పుల్లమ్మ, గోగు సారక్క, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ బొల్లి శశి కుమార్, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మైనార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప సామూహిక భిక్షలు

*కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని గారెపల్లి శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సామూహిక భిక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం చల్ల లక్ష్మీ-జక్కిరెడ్డి దంపతులు, బందం తిరుపతి రెడ్డిలు అయ్యప్ప మాల ధారణ స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు పీచర రామకృష్ణ రావు, పెండ్యాల రంజిత్ కుమార్, కొట్టె ప్రభాకర్, కామిడి వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.



## శతాధిక వృద్ధురాలు మృతి

*మహముత్తారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మహముత్తారం మండలకేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు పోగుల లస్మమమ్మ(115) మంగళవారం మృతి చెందింది. ప్రస్తుత కాలం నేపథ్యంలో ఇన్ని సంవత్సరాలు బ్రతుకడం చాలా కష్టమని, ఇలాంటి వారు చాలా అరుదుగా జీవిస్తుంటారని స్థానికులు తెలిపారు. ఇన్ని సంవత్సరాలు బ్రతికి వృద్ధురాలు వారి కుటుంబానికి సంబంధించిన మనుమలు, ముని మనుమలను చూసిందని వారు తెలిపారు.

## పిఏసీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

*కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

అసెంబ్లీ కమిటీ హాల్లో పిఏసి సమావేశంలో మంగళవారం ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే, పిఏసీ సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొని మాట్లాడారు. 2014-15నుండి 2020-21సంవత్సరాలకు సిఅండ్ఏజీ యొక్క నివేదికలలో ఉన్న ఆడిట్ పారాలను పరిగణించి, పరిశీలించాలని అన్నారు. పాఠశాల విద్య, ఉన్నత విద్యా శాఖలకు సంబంధించిన పలు విషయాలపై పిఏసీ సమావేశంలో శ్రీధర్‌బాబు మాట్లాడారు.



## క్రీడా మైదానంలో పిఏసిఎస్ భవన నిర్మాణ పనులను వెంటనే నిలిపి వేయాలి

**-ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో**

**-తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత**

*మహముత్తారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



క్రీడా మైదానంలో పిఏసిఎస్ భవన నిర్మాణ పనులను వెంటనే నిలిపి వేయాలని మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తా రోకోను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ..మహముత్తారం మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల పరిధిలోని మండల క్రీడా మైదానం పరిధి స్థలంలో పిఏసిఎస్ గోదాం కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టడం వల్ల విద్యార్థులకు విద్య విస్తరణకు, క్రీడా ప్రేమీకులకు అన్యాయం జరుగుతుందని, అంతేగాకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయడం కోసం కృషి చేయాలని, చేపట్టిన పిఏసిఎస్ గోదాం కార్యాలయ నిర్మాణ పనులను వెంటనే నిలిపి వేయాలని తహశీల్దార్ పాలకుర్తి మాధవికి వినతి పత్రాన్ని సమర్పించారు. నిర్మాణ పనులకు ఆపకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈధర్నాలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి దయ్యం వినోద్, నాయకులు మానేటి బాపు, రఘు, రాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, తుడుందెబ్బ వర్కింగ్ ప్రసిడెంట్ గొర్గె కిరణ్ కుమార్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ మల్లయ్య, మాల మహానాడు నాయకుడు పక్కల రాజబాబు తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉండాలి

**-మండల విద్యాధికారి దేవా నాయక్**

*కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

గురుకులం ఆదేశాల మేరకు ఈపిఐ(ఎక్స్టరల్ ప్యానల్ ఇన్స్పెక్షన్)లో భాగంగా మండల విద్యాధికారి అజ్మీరా దేవా నాయక్ ఆధ్వర్యంలోని ప్యానల్ టీమ్ మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళశాలను సందర్శించారు. సందర్శనలో భాగంగా ప్యానల్ టీం సభ్యులు అందరూ సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులందరీ తరగతి గతి బోధననను పరిశీలించారు. విద్యాధికారి దేవా కళశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్



అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ప్యానల్ టీం సభ్యులు ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ప్యానట్ టీం తరపున విచ్చేసిన దొబ్బలపాడు మోడల్ స్కూల్లో పిజిటీగా విధులు నిర్వర్తిస్తున్న అజ్మీరా రాజు ఇదే కళశాలకు చెందిన పూర్వపు విద్యార్థి కావడంతో వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ..కళశాల వాతావరణం బాగుందని, ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా ఉంటూ విద్యార్థుల బంగారు భవితకై నిరంతరం పాటు పడాలని, వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, ప్యానల్ టీం సభ్యులు రామగిరి రాజు, యు.శ్రీనివాస్, ఎన్.రవీందర్, ఎల్.రమేష్, స్వప్న రాణి, ప్రేమలత, రమాదేవి, ఉపాధ్యాయురాళ్లు జే.శ్రీలత, కే.సంధ్యారాణి, పిడి ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు న్యూట్రీషన్ ఫుడ్ గర్భిణీలకు పంపిణీ

*మహదేవపూర్(కాటారం), డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి, కాళేశ్వరం పిహెచ్‌సీలలో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు కేసిఆర్ న్యూట్రీషన్ ఫుడ్ గర్భిణీ స్త్రీలకు నేడు పంపిణీ చేయనున్నట్లు హెల్త్ సూపర్‌వైజర్ యండి మాశుభ్ అలీ మంగళవారం తెలిపారు. అదేవిధంగా అంబట్‌పల్లి పిహెచ్‌సీలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఏఎన్ఎం శైలజ, ఆశా వర్కర్ సారక్క, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

*కోల్‌బెల్ట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

సింగరేణి ఆద్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు బహుమతులను ప్రధానం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ, సింగరేణి సీఎండీ ఆదేశాల మేరకు వజ్రోత్సవ సప్తాహ వేడుకల్లో భాగంగా భూపాలపల్లి ఏరియాలో ఆగస్టు 27 నుండి నవంబర్ 11 వరకు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విధ్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్ధులకు మంగళవారం జీఎం కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంకు పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారం అద్యక్షత వహించగా జీఎం శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరై బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బి వెంకటయ్య, ఏజిఎం రామలింగం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

## కాలనీ వాసులతో మాట్లాడిన సింగరేణి అధికారులు

*కోల్‌బెల్ట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని శాంతినగర్ కాలనీ వాసులతో కార్పోరేట్‌కు చెందిన సింగరేణి అధికారుల బృందం మంగళవారం పర్యటించి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని శాంతినగర్, పరిసర ప్రాంతాలను తనిఖీ చేసిన అనంతరం కాలనీ వాసులతో జీఎం ఆర్అండ్‌డి ఎస్‌డి సుభాని, భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేటికే ఓసీపీ 02 బ్లాస్టింగ్ ప్రదేశంను 500 మీటర్ల దూరంకు మార్చటం జరిగిందని, అలాగే గత మూడు రోజులుగా బ్లాస్టింగ్ తీవ్రతను తగ్గించుటకు చర్యలు తీసుకోవటం జరిగిందని వెల్లడించారు. దుమ్ము, దూళీ చేరకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారుల వెంట ఎల్‌వి సూర్యనారాయణ, సాంబయ్యలు పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## దేవాలయ నిర్మాణంకు విరాళాలు

*భూపాలపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం పలువురు దాతలు తమ విరాళంను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి అందజేశారు. బిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ రూ. 50016, జంగేడు పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ రూ. 50016, సితార గ్రాండ్ యజమాని లక్ష్మీనారాయణ రూ. 50016 చెక్‌లను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు కుర్మిల్ల శ్రీనివాస్, బిబి చారి, ఆకుదారి రాయమల్లు, మేనం తిరుపతి, సెగ్గెం సిద్దూ, కేవి అశోక్ పాల్గొన్నారు.

# క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీ

*భూపాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిష్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గిఫ్ట్ ప్యాకెట్‌లను క్రిస్మస్ కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, భూపాలపల్లి జిల్లా మైనార్టీ అధికారి బుర్ర సునిత, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, తహసీల్దార్ ఎండి ఇక్బాల్, ఫాస్టర్‌లు ధామస్, రాజవీరు, నాయకులు కుర్మిల్ల శ్రీనివాస్, బిబి చారి, ఆకుదారి రాయమల్లు, మేనం తిరుపతి, సెగ్గెం సిద్దూ, కేవి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పేయింటర్స్ నిరాహార దీక్షలు

*భూపాలపల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త*



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ రేట్లను పెంచాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం నిరహార దీక్షలను జిల్లా పేయింటర్స్ భవన నిర్మాణ కార్మిక అసోసియేషన్ ఆద్వర్యంలో చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన నిరాహార దీక్ష శిభిరంకు అసోసియేషన్ జిల్లా అద్యక్షుడు కీర్తి రాజమౌళి అద్యక్షత వహించగా ఈ సందర్భంగా మాట్లాడారు. ఈనెల 20 నుండి 31 వరకు పేయింటర్స్‌కు ధరలను పెంచాలని కోరుతూ నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి రమేష్, నోముల రఘు, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే యాకుబ్‌పాష, ఎర్ర విజయ్, కోశాధికారి అక్కపల్లి సంపత్, సంయుక్త కార్యదర్శి జంగిలి ప్రమోద్‌రావు, గౌరవ సభ్యులు గాలిపెల్లి గట్టయ్య, కుక్క శ్రీనివాస్, ఆత్కూరి మల్లేష్, అరికిల్ల శ్యాం, ఆత్కూరి బాపు, నీలాల రమేష్, బైరి ప్రేమ్, భూక్య రమేష్, బండారి సతీష్ పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేయాలి

**-డాక్టర్ విశారధన్ మహరాజ్**

*మొగుళ్లపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

పూలే అంబేద్కర్ ఆశయ సాధన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలంతా ఏకమై తమ స్వరాజ్యాన్ని స్థాపించుకొని అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించాలని డిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారధన్ మహరాజ్ అన్నారు. మంగళవారం పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రలో భాగంగా మండలకేంద్రంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించి సభలో మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని రచించి కోట్లాది బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు సర్వ హక్కులు అవకాశాలు కల్పించారని అన్నారు. దేశంలో 2000సంవత్సరాలుగా సామాజిక రాజకీయ ఆర్థిక పేదరిక సంకెళ్లను తొలగించి పీడిత ప్రజలకు జీవితాల్ని మానవ హక్కులను ప్రసాదించి ప్రపంచాన్ని చూపిన దేవుడు అంబేద్కర్ అని తెలిపారు. స్వరాజ్య పాదయాత్ర ద్వారా అంబేద్కర్ చెప్పిన రాజ్యము, యుద్ధము, సింహసనము, రాజకీయ విద్య, ఓటు చైతన్యాన్ని తెలంగాణ అంతటా కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్, పాదయాత్ర ఇంచార్జ్ లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు రవీందర్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన గండ్ర జ్యోతి

*చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాలలో వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ ఛైర్‌ఫర్సన్ గండ్ర జ్యోతి మంగళవారం పరామర్శించారు. మండలకేంద్రానికి చెందిన మృతుడు గోల్కోండ రమేష్, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన అనుముల కొమురయ్య, చల్లగరిగకు చెందిన పోశాల మొండయ్యలు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గండ్ర జ్యోతి మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అనంతరం వేర్వేరుగా ఆర్థిక సహయాన్ని అందజేశారు. ఆమె వెంట ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, సర్పంచ్ ఆకుల రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, కో-ఆప్షన్ సభ్యుడు రాజ్ మహమ్మద్, నాయకులు బుర్ర శ్రీధర్, గుండా రవీందర్, గుర్రం తిరుపతి, పెరుమాండ్ల రవీందర్, శ్రీనివాస్, రాకేష్, రమేష్, రవీందర్ తదితరులు ఉన్నారు.

## వేతన ఒప్పంద అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

*కోల్‌బెల్ట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

దేశంలోని బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందం విషయంలో కోలిండియా యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తున్నందున పోరాట ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ అద్యక్ష, కార్యదర్శులు వంగాల రామస్వామి, కంపేటి రాజయ్య కోరారు. పట్టణంలో శ్రామిక భవనంలో విలేకరులతో వారు మాట్లాడుతూ కోలిండియా యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాల మద్య వేతన సవరణ విషయంలో పలుమార్లు సమావేశాలు జరిగినా ఎలాంటి పురోగతి లేకుండా పోయిందని ఆరోపించారు. పలుమార్లు సమావేశాలు నిరహించి సమస్యకు పరిష్కారం చూపకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, యూనియన్లు 30 శాతం నుండి 28 శాతంకు వేతన సవరణ విషయంలో తగ్గినా యాజమాన్యం నుండి ఎలాంటి ప్రతిపాదనలు రాకపోవటంతో యూనియన్‌లు బహిష్కరించటం జరిగిందన్నారు. కోలిండియా యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ సింగరేణి వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, జనవరి 7న సదస్సు నిర్వహించి సమ్మె తేదిని ప్రకటించటం జరుగుతుందని వెల్లడించారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

*మొగుళ్లపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ సీనియర్ విభాగంలో జిల్లా నుండి ఇ.రాజు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సాంభయ్య, ప్రధాన కార్యదర్శి గుండెల్లి రాజయ్య మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ స్థాయి రాజస్థాన్‌లోని జైపూర్ నందు ఈనెల 24, 25, 26తేదీలలో జరుగుతాయని తెలిపారు.

## నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:* గత రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ఉషోదయ వాకర్స్



అసోసియేషన్ నూతన కమిటీ పదవి బాధ్యతలు చేపట్టిన విషయం విదితమే. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మా అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాధుల శ్రీనివాస్, వైద్యులు వీరన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, ఉషోదయ వాకర్స్ ఫౌండర్ రవీందర్ గుప్తా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, విశ్రాంతి ఉద్యోగి వంగ రామన్న, ఇనుగుర్తి సుధాకర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, సిరిపురం వీరన్న, కాంగ్రెస్ నాయకులు మీసాల సురేష్, మహిపాల్ రెడ్డి, శేఖర్, దామోదర్ శర్మ, కుమార్, మార్కండేయ, లక్ష్మణ్, చారి, చంద్రయ్య, పాల్గొన్నారు.

## దళితులందరికీ దళితబంధు అమలు చేయాలి

**- బికెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:* రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధును రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ కార్యకర్తలకే అమలు చేస్తున్నారని దళితులలో పేదలను గుర్తించి బంధును అమలు చేసి ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులను అమలు చేయాలని




తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘణపురం లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని అర్హులైనందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేసి నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి, సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, నాయకులు రాజు, రమేష్, శ్రీను, నారాయణ, సతీష్, రవీందర్, లింగ్యా, బిచ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ వెంకట్ రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

*కురవి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:* ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎమ్మెల్సీ వెడవల్లి వెంకట్ రెడ్డి సతీమణి వెంకటమ్మ కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎంపీ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మంగళవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీరోలు సర్పంచ్ శ్యామల రంగమ్మ, ఎంపీపి నర్సయ్య, హరిందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## గంటల వ్యవధిలోనే నగదు చెల్లింపు

**- ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కోటపాటి వెంకటేశ్వర్లు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:* భారతీయ జీవిత భీమా సంస్థలో పాలసీ దారునిగా చేరిన కొన్ని నెలలకు ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగి మరణిస్తే కొన్ని గంటలలోనే



మృతుని కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో నగదును చెల్లించడం జరుగుతుందని మహబూబాబాద్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కోటపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో జిల్లాలోని దంతాలపల్లి మండలం, బొడ్లాడ గ్రామానికి చెందిన గువ్వ ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమెకు రావల్సిన పాలసీ నగదును భర్త వీరయ్యకు ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవిత భీమా రంగంలో ఏకైక ప్రభుత్వ జీవిత భీమా సంస్థ అని నమ్మకానికి పేరుగాంచిన సంస్థ అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ రంగ సంస్థలలో పాలసీ తీసుకొని మీ కుటుంబానికి మీరు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు హన్మంతు బాబు, మంగ్యానాయక్, ప్రవీణ్, ధరావత్ శంకర్, ఏజెంట్ బాణాల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పండ్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

**- ఎంపీపి గుగులోతు పద్మావతి రవినాయక్**

*కురవి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:* బలవర్ధకమైన ఆహారంతోనే గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపి గుగులోతు పద్మావతి రవినాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గర్భిణీ స్త్రీలకు సోఫార్ బాలవికాస



సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా కెనడా ఫండ్ వారి ఆర్థిక సహాయంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు వారు తీసుకోవల్సిన జాగ్రత్తలను సూచిస్తూ తల్లి బిడ్డల సంబంధం, కుటుంబ విలువలు తెలియచేశారు. గర్భిణీలు కుంకుమ పువ్వు, పండ్లు, బలవర్ధకమైన ఆహార పోషక పదార్థాలు అందచేశారు. అదేవిధంగా బిబి నాయక్ తండాలో సర్పంచ్ బోడ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో పిల్లలకు పౌష్టికాహారమైన బాలామృతం అందచేశారకు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ మంజుల రెడ్డి, సిడిపిఓ ఎల్లమ్మ, కోఆర్డినేటర్ వసంత, ఏఎన్ఎం నసీమ, అంగన్వాడీలు విజయలక్ష్మి, అరుణ, ఉమా మహేశ్వరి, వసంత, భాగ్య, వహీదా బేగం, బిబి నాయక్ తండా గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలకు నూతన భవనాలు నిర్మించాలి

**- మండల వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:* ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామ పంచాయితీలకు నూతన భవనాలు నిర్మించాలని మండల వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఆమె నివాసం వద్ద కలిసి వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామ పంచాయితీలలో భవనాలు లేకపోవడం వలన పరిపాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయితీలకు నూతన భవనాలు నిర్మించి మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అందుకు స్పందించిన మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి నూతన భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రభుత్వాదేశాలను మిల్లర్లు పాటించాలి

*మహబూబాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:* ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న మిల్లర్లు ప్రభుత్వాదేశాలను పాటిస్తూ ఇచ్చిన సమయానికనుగుణంగా సిఎంఆర్ బియ్యాన్ని ఈ నెల 31 లోగా విడుదల చేయాలని సివిల్ సప్లై, టాస్క్‌ఫోర్సు వరంగల్ జిల్లా ఇంచార్జి ప్రభాకర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌తో కలిసి సంబంధిత శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన సమయంలోగా బియ్యాన్ని విడుదల చేయకుంటే నిర్లక్ష్యం చూపిన మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెట్టడమే కాకుండా జరిమానా విధించడం జరుగుతుందని తెలియచేశారు.

## డోర్నకల్ ఎమ్మెల్యేని పరామర్శిస్తున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే

*మహబూబాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:* ఇటీవల డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ హైద్రాబాద్‌లో తన మోకాలికి



శస్త్ర చికిత్స చేయించుకున్న అనంతరం చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో తన నివాసానికి వచ్చిన విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మంగళవారం తన నివాసానికి వెళ్లి ఆయనను కలిసి పరామర్శించి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆరోగ్యం త్వరగా కోలుకొని ప్రజా సేవలో ఆయన ముందంజలో ఉండాలని ఆ భగవంతుని వేడుకుంటున్నానన్నారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఎండీ ఫరీద్, నాయకులు మార్నేని వెంకన్న, సూదగాని మురళి, నాయిని రంజిత్, గద్దె రవి, యాళ్ల మురళీధర్ రెడ్డి, ఉప్పలయ్య, నవీన్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎండీ ఫరీద్**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:* గత కొన్ని రోజుల నుండి జిల్లా కేంద్రంలోని దైవకృప వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ విభాగంలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎండీ ఫరీద్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దైవకృప వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో ఉచిత టైలరింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డా॥ సీతామహాలక్ష్మి హాజరు కాగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో బాల కార్మిక సంస్థ ఛైర్మన్ నాగవాణి, దైవకృప వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లోకేష్ నాయక్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# శరణు, శరణు, శరణుఘోష....

## మారుమ్రోగిన అయ్యప్పల శరణుఘోష

## నెల్లికుదురులో ఘనంగా మహాపడి పూజ

నెల్లికుదురు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

దీక్ష, మాల, నియమాలుః అయ్యప్ప భక్తులు కార్తీకమాసం నుండి మార్గశిర, పుష్యమాసాల వరకు ధృడమైన నియామాలను ఆచిరిస్తూ, బహిరకమైన సౌకార్యాలను సైతం పరిత్యజిస్తూ, మద్య, మాంస, దూపమాన ంలాంటి వ్యసనాలకు దూరంగాఉంటూ, సా ్వమి చింతనలో స్వామి భక్తులతో సమయం గడుపడం. సాత్విక జీవనం అవలంబించడం ఈ దీక్షలో ముఖ్య లక్షణాలు. వీరి ధినచర ్య తెల్లారు ఝూమున్నే లేచి చన్నీటి స్నానం చేయడంతో మొదలౌతుంది. నల్లని వస్త్రాలు, తులసిమాల ధరించి, నుదుటి వీభూతిపై గంధం బొట్టు దరిస్తారు. ప్రతి రోజులు ఎక్కువ బాగం పూజ, భజనాది కార్యక్రమాలతో గడుపుతారు, కటికనేలమీద పడుకుంటారు, అందరినీ స్వామి అని సంబోదిస్తారు. దుర్భాషలకు దూరంగా ఉంటారు. ఇలా ఒక మండలం (41రోజుల)పాటు నియమాలతో గడుపుతూ అయ్యప్పస్వామి దీక్షను కొనసాగిస్తారు.

దీక్ష తీసుకోవాల్సిన భక్తులు గురుస్వామి(6సార్లు మాలవేసిన సీనియర్ స్వామి) వద ్దనుండి ఉపదేశంలో మాలను ధరిస్తాడు. మాలధారణ అనంతరం తన శరీరాన్ని భగవంతుని అంకితం చేయాలి. తమకు కనపడే ప్రతి ఒక్కరిని స్వామి ప్రతి రూపాలుగా భావించాలి. అయ్యప్పశరణుఘోషను విడువకూడదు, నిత్యం భజనల్లో పాల్గొనాలి.

**అయ్యప్పపూజ విధానం :**

శ్రీవిఘ్నేశ్వర అన్నపూజ, శ్రీవిఘ్నేశ్వర అక్టోతరశతనామావళి, శ్రీసుబ్రహ్మనే ్యశ్వర స్వామి పూజ, శ్రీసుబ్రహ్మనే ్యశ్వర అక్టోతరశతనామావళి, అయ్యప్పస్వామి అన్నపూజ, అయ్యప్పస్వామి అక్టోతరశతనామావళి, అయ్యప్పస్వామి శరణుఘోష పూజ.

**ఇరుముడి :** రెండు అరలున్న మూట భక్తులు నెత్తిన పెట్టుకుని మోసుకపోతుంటారు. ఇరుముడిలో టెంకాయలు, వక్కలు, తమలపాకులు, నాణాలు, పసుపు, గంధంపొడి, విభూతి, పన్నీరు, బియ్యం, అటుకులు, మరమరా లు, బెల్లం/అరటిపళ్ళు, కలకండ, అగరవత్తులు, కర్పూరం, మిరియాలు, తేనే, ఎండుద్రాక్ష, తువ్వాలను పెట్టుకుంటారు. వస్తువులను ఇరుము డిగా కట్టుకునే విధానాన్ని'కెట్టువీరా'లేదా'పల్లికెట్టు' అంటారు.

**స్వామివారి పడిపూజ :** పడి అంటే 18, ఐతే పద్దెనమిది మెట్లలో18 దైవ రూపాలతోకూడిన అయ్యప్ప అరాధన.

**హరివరాసనం :** అయ్యప్పపడి పూజలో“హరివరాసనం”లేదా‘ ‘శ్రీహరిహారత్మాజాష్టకం”గానం చేయడం సంప్రదాయకం. శబరిమలై ఆలయంలో రాత్రిపూట మందిరం మూసేముందు ఈ స్రోత్రాన్ని పాడుతారు. ఈ శ్లోకం అయ్యప్పలకు రాత్రి పడుకునే మందు అయ్యప్పలకు జోలపాటలాంటిది. ఈ శ్లోకం తరువాత స్వామి శరణం అని చెప్పుకొవద్దని చెబుతారు. ఈ స్తోత్రంలో 8 శో ్లకాలున్నాయి. అందులో మెదటిది

హరిపరానసమ్ విశ్వమోహానమ్
హరితదీశ్వరమ్ ఆరాద్యపాదుకమ్
అరివిమర్దనమ్ నిత్యవర్తనమ్
హారిహారాత్మకం దేవమాశ్రయే
శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్ప
శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్ప

**భక్తుల శబరిమలై యాత్ర :** దీక్ష స్వీకరించి నియమాలతో మండల గడిపిన భక్తులు శబరిమలై యాత్ర చేస్తారు. ఈ దీక్ష స్వామి సన్నిధానంతో ముగిస్తుంది. శబరిమలై కేరళలోని పత్తినంతిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల ప్రాంతం కిందికి వస్తుంది. ఇది సముద్రమట్టానికి 3వేల అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు 18కొండల మద్య కేంద్రీకృతమై ఉంటుంది. ఈ యాత్ర నవంబర్ నెలో మెదలై జనవరి నెలలో ముగుస్తుంది. మండలపూజ (నవంబర్17న) మకరవళక్కు (జనవరి 14న) జరుగుతాయి. కేవలం జనవరి 14న మాత్రమే మకరజ్యోతి దర్శనమిస్తుంది, ఇదే ప్రత్యేకం.

**ఎరుమేలీతో శబరిమలై యాత్ర మొదలుః**

శబరిమలై యాత్ర ఎరుమేలీతో మొదలౌతుంది. ఎరుమేలీలో “వావరుస్వామి”ని భక్తులు దర్శించుకుంటారు(అయ్యప్ప పులిపాల కోసం ఆడవికి వెళ్ళినపుడు అతనిని అడ్డగించిన ఒక దొంగ అనంతరం స్వామి సన్నిహిత భక్తుడుగా మారాడు. అదే విదంగా ఎరుమేలీ వద్ద ఉన్న దర్మశాస్త్ర ఆలయంలో అయ్యప్పస్వామి దనుర్భాణాదారియై ఉంటాడు. ఇక్కడ వినాయకుని కూడ ఉంటాడు. ఈయనను కన్నెమాల గణపతి అంటారు.

స్వామి భక్తుల పాదయాత్ర మొదలు : కన్నెమాల గణపతి నుండి భక్తుల పాదయాత్ర మొదలౌతుంది. పాదయాత్రకు రెండు మార్గాలున్నాయి. ఒకటి పెద్దపాదం, రెండోవది చిన్నపాదం. పెద్దపాదం దట్టమైన అభయారణ్యాల మద్య ఉన్న కాలీ బాట. అయితే ఎత్తైనా కొండలు, లోయలు ఉండటంతో కాలిబాటలో నడిచివెళ్ళ భక్తులు పడిపోకుండా ఉండెందుగాను స్వామి శరణం అంటు స్మరించుకుంటు వెళ్తారు. ఇలా కాలిబాటన నడుచుకుంటూ వెళ్ళి పెరియానపట్టమ్, చెరియానపట్టమ్ అనే స్థలాల గుండా దాటి పంబానదిని చేరుకుని పుణ్యస్ధానం ఆచరించి తిరిగి ఇక్కడికి 7కిలో మీటర్ల దూరంలో ఉన్న స్వామి సన్నిధానానికి చేరుతారు. మరోకటి చిన్నపాదం ఇక్కడికి బస్సులు వస్తాయి కనుక ఇక్కడి నుండి అతిసమీపంలో ఉన్న స్వామి సన్నిధానానికి చేరుతారు.

**సన్నిధానం :** భక్తులు పంబానదిలో పుణ్యస్ధానాలు ఆచరించిన పిమ్మట ఇరుముడిని తలపై పెట్టుకుని అయ్యప్పశరణుఘోషతో నీలిమలై అనే కొండమార్గం ద్వార ప్రయాణిస్తారు. కన్నెస్వాములు తమతో తెచ్చిన ఒక బాణాన్ని దారిలో శరణ్‌గుత్తి అనే చోట ఉంచుతారు. ఇక్కడి నుండి అయ్యప్ప సన్నిదానికి కిలోమీటర్ మాత్రమే ఉంటుంది. సన్నిధానం వద్ద ఉన్న 18మెట్లను పదునెట్టా ్టంబడి అంటారు. 18మెట్లను నమస్కారిస్తూ, శ్రోత్రాలు పఠిస్తూ మెట్లను ఎక్కుతారు. ఇలా స్వామిదర్శనం చేసుకున్న భక్తులకు మెక్షం లభిస్తుందంటారు.

నెల్లికుదురులో అయ్యప్పల మహాపడిపూజ.....స్వామి శరణు.. శరణుఘోషతో మార్రోమ్గించిన భక్తులుమండలకేంద్రం భస్టాండ్ సమీపంలోని శ్రీరంగనాయక స్వామి ఆలయ ప్రదేశంలో శనివారం గ్రామ అయ్యప్పభక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాపడి పూజ కార్యక్రమం గ్రామఅయ్యప్ప మండలి గురుస్వాముల నేతృత్వంలో ఉదయం 6గంటల నుండి ప్రారంబమైన అయ్యప్ప రథయాత్ర గ్రామంలోని వీదివీదిల గుండా తిరుగుచు భక్తులు దర్శనమిచ్చింది. అయ్యప్పపథనాకి వీదివీదుల్లోని భక్తులు టెంకాయలు. వాహానానికి నీళ్ళారపోసి హారతి కార్పురాలతో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సూర్యస్ధమయానంతరం ప్రారంబమైన మహాపడి పూజ కార్యక్రమంలో విశేషభక్తుల మద్య అత్యతం వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో అయ్యప్ప మాలాదారులు, అయ్యప్పమ ంత్రోత్స వాల మద్య నియమనిత్యష్ఠలతో, స్వాముల భక్తి భజనలతో పడిపూజ చుట్టు పరిసర ప్రాంతంమంతా అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగింది. కార్యక్రమంలో స్ధానిక అయ్యప్ప భక్తమండలి, తోపాటు వివిద మండలాల నుండి వచ్చిన స్వామలు, గురుస్వామలు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కుటుంబంలో బందిగా తెలంగాణ

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్

దంతాలపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

సకల జనులు పోరాడి వేలాది మంది ప్రాణాలర్పించి సాధించుకున్న స్వరాష్ట్రం కల్వకుంట్ల కుటుంబంలో బంధీ అయిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మహబూ బాబాద్ జిల్లా ఇంచార్జి కట్ట సుధాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేసీఆర్ ప్రజలకు ఎన్నో హామీలిచ్చి ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని రాష్ట్రంలో ఎక్కడ ఉప ఎన్నికలొస్తే ఆ ప్రాంతంలోనే సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కేసీఆర్ పాలనలో ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని ప్రజలకు వివరించడం కోసం పాదయాత్ర చేస్తుంటే రాజకీయం బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సదల శ్రీనివాస్, పూర్ణచందర్, దాసరి మురళి, చీకటి విజయ్, ప్రవీణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# మెను ప్రకారం పోషకాహారం అందించాలి

నర్సింహులపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతిరోజు మెను ప్రకారం చిన్నారులు, గర్భినీలు, బాలింతలకు పోషకాహారం అందించాలని మండలంలోని పడమటిగూడెం



సర్పంచ్ జొన్నలగడ్డ యాదలక్ష్మివెంకన్న అన్నారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యసన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై అక్షరాభ్యసం ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ప్రభుత్వం చిన్నారులు, గర్భినీలు, బాలింతలకు బలవర్ధకరమైన పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో లబ్దిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ శ్రేణులు

నర్సింహులపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఇటీవల స్ధానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ మోకాలు అఫరేషన్ చేయించుకుని హైద్రాబాద్‌లో విశ్రాంతి తీసుకుని మంగళవారం ఎమ్మెల్యే స్వగ్రామం



ఉగ్గంపల్లికి రావడంతో మండలంలోని పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేను కలుసుకుని ఎమ్మెల్యే ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, తొర్రూరు ఏఎంసీ మాజీ మార్కెట్ చైర్మెన్ టేకుల యాదగిరిరెడ్డి, వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, యూత్ మండల అధ్యక్షులు సురేష్, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ సంజీవరెడ్డి, నాయకులు పులి చింతల వెంకట్‌రెడ్డి, గుజి వీరస్వామి, దొనికెన రామన్నగౌడ్, సీతారాములు, ఉప సర్పంచ్ ఉప్పలయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 28లోపు సీఎంఆర్ బియ్యం డెలివరీ చేయాలి

## -అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 28లోపు సీఎంఆర్ బియ్యం డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ ఖరీఫ్ ధాన్యం 2021-22సంవత్సరానికి సంబంధించి జిల్లా లక్ష్యం 1,38,877,800 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, అందులో 98.38శాతం బియనయం డెలివరీ చేశామని చెప్పారు. మిగిలిన లక్ష్యం ఈనెల 28లోగా పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా జిల్లా లక్ష్యాలు పూర్తిచేయుటకు ఈ టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలోజిల్లా సివిల్‌సప్లయ్ అధికారిణి ఎం.రోజారాణి, టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్‌మెంట్ హైదరాబాద్ అధికారులు ప్రభాకర్, లక్ష్మారెడ్డి, డీఎం సివిల్‌సప్లయ్ సంధ్యారాణి, బి.వెంకన్న, నారాయణగౌడ్, డీటీఎస్ పాల్గొన్నారు.

## గర్భిణీలకు పోషకాహారం అందజేత

*గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి, ఇప్పల్‌తండా, శివనాయక్‌తండా, ఏపూరు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో లబ్ధిదారులుగా నమోదై ఉన్న గర్భిణీలకు




మంగళవారం ప్రతే ్యక పోషకాహారం అందజేసారు. సోపార్ బాలవికాస కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా వారి సహకారంతో డ్రైఫ్రూట్స్‌తో తయారు చేసిన మామ్ పౌడర్‌ను ఆయా గర్భిణీలకు అందజేసారు. గర్భం దాల్చిన సమయం నుండి ప్రసవం జరిగే వరకు గర్భిణీలు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా గూడూరు సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ మాట్లాడుతూ గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రోగ్రాం మేనేజర్ మంజులారెడ్డి, కోఆర్డినేటర్ వసంత, సర్పంచ్ పూనెం యాకయ్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నాగన్న స్మారకసభను విజయవంతం చేయాలి

*గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈ నెల 26న నిర్వహిస్తున్న అరుణోదయ నాగన్న పోరు పాట సంస్మరణ కార్యక్రమానికి



కళాకారులు, మేధావులు అధిక సంఖ్యలో తరలి రావాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మండల నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్మారక సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు పుల్లన్న, ఉపేంద్రచారి, జగత్‌రెడ్డి, శ్రీను, సురేష్, జనార్ధన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విక్రం సంతాప సభలు...

నాలుగు రోజుల క్రితం పాముకాటుతో మృతి చెందిన న్యూడెమోక్రసీ తెలంగాణ నార్త్‌ఈస్ట్ కమిటి నాయకుడు, మాజీ దళ కమాండర్ పెనక వెంకన్న అలియాస్ విక్రం సంతాప సభలను మండలంలోని గండితండ, అవుసలితండ, చిల్లగండితండాలలో మంగళవారం నిర్వహించారు. ఎన్డీ పార్టీకి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌వీ సోషల్‌మీడియా జనగామ జిల్లా ఇన్‌చార్జిగా మబ్బు ఉదయ్

*జనగామ టౌన్, డిసెంబరు20 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్‌వీ సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు వంగ ప్రణీత్‌రెడ్డి హాజరై విద్యార్థి విభాగానికి దిశ నిర్దేశం చేశారు. అనంతరం బీఆర్ఎస్‌వీ సోషల్‌మీడియా జనగామ జిల్లా ఇన్‌చార్జిగా మబ్బు ఉదయ్‌ని ప్రకటించారు. ఈసందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ తన నియామకంపట్ల జిల్లా, స్థానిక మంత్రి దయాకర్‌రావుకు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. పార్టీ అభివృది కోసం నిత్యం ప్రజాసేవకై పాటు పడతానని తెలిపారు. కార్యక్రమంలో గడ్డం పవన్, నాగపురి సాయికిరణ్, అర్జున్‌ప్రసాద్, చంద్రమౌళి పాల్గొన్నారు.



## వినియోగదారులకు అవగాహన సదస్సు

### వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

### కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకన్న

*ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :*

డిసెంబర్ 24 వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొన ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి. వెంకన్న ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల కమీషన్లు అనే అంశంపై జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య విద్యార్థులకు అవగాహన కలిగించారు. గతంలో వినియోగదారుల వివాదాలను వినియోగదారుల ఫోరంలు పరిష్కరించేవని, వీటి స్థానంలో 2019 హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో. జాతీయ స్థాయిలో వినియోగదారుల కమీషన్లు వినియోగదారుల వివాదాల పరిష్కారం కోసం పనిచేస్తుందని మన రాష్ట్రంలో రాష్ట్ర కమీషన్ లోనే హైదరాబాద్ కేంద్రంగా ఎక్కువ ఫిర్యాదులు చేస్తున్నారని, ఇతర గ్రామీణ జిలా ్లల్లో అవగాహన లేని కారణంగా వినియోగదారులు నష్టాలకు గురైనప్పటికీ ఫిర్యాదు చేయలేకపోతున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు తమ హక్కులు తెలుసుకొని కమీసన్ల ద్వారా తగు నష్టపరిహారం పొంది వినియోగదారుల కమీషన్ల సేవలను వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం. రామారావు, గణితశాస్త్ర అధ్యాపకులు జి. సృజన, జువాలజీ అధ్యాపకులు పి.రమాంజలి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు వి. కృష్ణ పాల్గొన్నారు.

## సీడీపీ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాజయ్య

*లింగాలఘణపురం, డిసెంబరు20 ప్రభాతవార్త :*

సీడీపీ నిధులు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మంజూరు చేసినట్లు నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ తెలిపారు. మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



తెరాస సీనియర్ నాయకులు నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తన సీడీపీ నిధుల నుంచి విడుదల చేసిన అభివృద్ధి పనుల జాబితాలో నియోజకవర్గంలో లింగాలఘణపురం మండలం, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం, రఘునాథపల్లి, చిల్పూర్, జఫర్‌గడ్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు గాను రూ.1,41,93,615లు మంజూరు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ చిట్లజయశ్రీ, మండలపార్టీ అధ్యక్షుడు , రైతుబంధు సమితి అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, దిశా కమిటీ సభ్యులు ఉద్దుల భాగ్యలక్ష్మీ, నెల్లుట్ల గ్రామశాఖ అధ్యక్షులు మోటె వీరస్వామి, జీడికల్ దేవస్థాన కమిటీ ధర్మకర్తలు కొత్తకొండ గోవర్ధన్, కాటం రాజశేఖర్, నెల్లుట్ల గ్రామ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లరాహుల్, మండల యూత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి, యువజన నాయకులు మబ్బు కర్ణాకర్, కృష్ణ, నల్ల విజయ్, సైదులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

*జఫర్‌గడ్, డిసెంబరు20 ప్రభాతవార్త :*

టీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని మండల కోఆర్డినేటర్ పసునూరి మహేందర్‌రెడ్డి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పబ్లిక్‌రిలేషన్ ఆఫీసర్ ఫర్ పొలిటికల్ ఎఫైర్స్‌గా నియమించిన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో తు చ తప్పకుండా నిర్వర్తిస్తూ ఎమ్మెల్యే ఆదేశానుసారం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు చేరేవిధంగా ఎల్లవేళలా ప్రయత్నిస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ ఐదవసారి డాక్టర్ టి.రాజయ్య ఎమ్మెల్యేగా గెలుపుకోసం కష్టపడి అందరిని కలుపుకుని పనిచేస్తానని తెలియచేశారు.




## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు

*గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

ఆత్మహత్య చేసుకుంటుననట్లు సెల్ఫీ వీడియో ద్వారా సోషల్ మీడియాలో పోస్టు పెట్టి ఆ తర్వాత మొబైల్ స్విచాఫ్‌లో పెట్టుకున్న ఓ యువకుడిని పోలీసులు బ్లూకోడ్ విధానం ద్వారా గుర్తించి చికిత్సకై ఆసుపత్రికి తరలించిన సంఘటన గూడూరు మండలంలో మంగళవారం జరిగింది. మండలంలోని చిన్నఎల్లాపురం శివారు హోముతండాకు చెందిన బానోతు సంతోష్ అనే యువకుడు మంగళవారం మధ్యాహ్నం పురుగులమందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. తను చనిపోతు న్నానని, తన చావుకు ఎవరు కారణం కాదంటూ తీసుకున్న సెల్ఫీ వీడియోను సోషల్‌మీడియాలో పోస్టు చేసాడు. ఆ తర్వాత తన మొబైల్ స్విచాఫ్ పెట్టుకున్నాడు. కాగా ఈ వీడియోలు చూసిన వారు ఇచ్చిన సమాచారం మేరకు లాక్ టవర్ లొకేషన్ పెట్టి చూడడం జరిగిందని, సిగ్నల్ ఏరియా నర్సంపేటను చూపించడంతో బ్లూకోడ్ సిబ్బందిని అక్కడికి పంపించినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. ఈ సిబ్బంది అక్కడ గంటపాటు ప్రయత్నించి సంతోష్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అతడిని వెంటనే నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగిందని, ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.



## రిజర్వేషన్ సాధన కోసం ఎల్‌హెచ్‌పిఎస్ పోరాటం

*గంగారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ సాధన, గిరిజన బంధు అమలు గురించి ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో పోరాటాలకు శ్రీకారం చుడుతున్నట్లు



ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్‌లు అన్నారు. గంగారం మండలంలో మంగళవారం నిర్వహించిన మండలస్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. పోరాటాల రూప కల్పన కొరకు ఈనెల 24న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస ్యలపై, ఆర్ఓఎఫ్ఆర్ హక్కు ప త్రాల మంజూరుపై, పంటలకు గిట్టుబాటు ధరల కల్పన గురించి చర్చించేందుకు జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహి స్తున్నట్లు వెల్లడించారు. ఈమేరకు మండలం నుండి పెద్దెత్తున ఈ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు బోడ శంకర్‌నాయక్‌తో పాటు భూక్య బాలు, బానోతు సుమన్, మాలోతు సీతారాం, బోడ బోజ, మాలోతు హరిలాల్ పాల్గొన్నారు.

## మైనార్టీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

*జఫర్‌గడ్, డిసెంబరు20 ప్రభాతవార్త :*

మైనార్టీ రుణాలను మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.నజీర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన మైనార్టీలు రుణాలకోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు రేషన్‌కార్డు కలిగి ఉండి 21సంవత్సరాల నుంచి 55సంవత్సరాల వారు అర్హులని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తెలంగాణలో ప్రజా సంక్షేమ దిశగా కేసీఆర్ ప్రభుత్వం

◆గిరిజన తండాల బాగోగుల పై ప్రత్యేక శ్రద్ధ
◆సంగెం, గీసుగొండ మండలాల్లో పలు అబివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన మంత్రి సత్యవతి, ఎమ్మెల్యే చల్లా!





**సంగెం/ గీసుగొండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

దేశంలోనే తెలంగాణ రాష్ట్రంను ప్రజా సంక్షేమ దిశగా సీఎం కేసీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారని తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవథిరాథోడ్ ఉద్ఘాటించారు. వరంగల్ జిల్లా పర్కాల నియోజకవర్గంలోని సంగెం, గీసుగొండ, మండలాల్లోని పలు అభివృద్ధి కార్య క్రమాలను ఎమ్మెల్యే ధర్మారెడ్డితో కల్సి మంత్రి సత్యవథి రాథోడ్ శంఖుస్థాపనలు చేశారు. గీసుగొండ మండలంలోని కోనాయి మాకుల గ్రామంలో 87,45లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న బాల సదనం, భవన నిర్మాణ పనులను, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధునిక వ్యవసాయ పనిముట్ల అద్దె కేంద్రంములను శంఖుస్థాపనలు చేశారు. మండలంలోని మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజ్‌తో రూ. 7కోట్ల 71లక్షల రుణాలు పంపిణీ చేసిన అనంతరం సంగెం మండలంలోని బిక్కోజి నాయక్ తండా నుంచి బాలునాయక్ తండా వరకు బీటీరోడ్‌తో పాటు రూ. 2 కోట్ల 68 లక్షల విలువతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సత్యవథి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడని అందులో గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేసి వారి బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌యే అని ఆమె కొనియాడారు. గత ఉమ్మడి రాష్ట్రంలో మారు మూల గిరిజన తండా లకు రవాణా సౌకర్యాలు లేక చాలా ఇబ్బందు లుండేవని అలాంటిది కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి తండాకు బీటీ రోడ్లు వేయడం గర్వనీయమన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకంటే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో దూసుకపో తుందని దీనినిఓర్వలేని బీజపి సోషల్‌మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అలాంటి వారిని గ్రామల్లోకి తండాల్లోనికి వస్తే నిలదీసి ప్రశ్నించాలని వారి తప్పుడు కూతలకు అడుడకట్ట వేసి తరిమి కొట్టాలని తెలిపారు. అంగన్వాడీ భవాలు లేని గ్రామపంచాయితీ తండాల్లో నూతన అంగన్వాడీ భవనాలు త్వరలోనే మంజూరుగావిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఏ విధంగా ఉన్నాయో. నేటి ప్రత్యేక రాష్ట్ర పాలనలో అభివృద్ధి ఎలా ఉందో ఓసారి ప్రజ లు బేరీజు వేసుకోవాలని నాటికి నేటికి అభివృద్ధిలో ఎంత తేడాఉందో పునరాలోచన చేసుకోవాలని ఎందుకు పనికి రానివారు గ్రామాల్లోకి వచ్చి తప్పుడు ప్రచారం చేస్తూ బుద్ది హీనులైవుతున్న బీజేపి నాయకులకు తగిన రీతిలో ప్రజలు వారికి బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం మంత్రి సత్యవథి తండాలోని ప్రతి ఇంటికి వెల్లి వారి భాషలో యోగక్షేమాలు తెలుసుకున్న అనంతరం గిరిజన మహిళలతో కలిసి ఆటాపాటలతో గిరిజన సాంప్రదాయ నృత్యాలు చేశారు దీంతో వారి నృత్యంలో మమేకమై పోయారు. వీరి నృత్యాన్ని తిలకించిన అధికారులు ప్రజాప్రతినిధులు నాటి సాంప్రదాయాన్ని గుర్తు చేసుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి, అడిషనల్ కలెక్టర్ అశ్విని, వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వ ర్‌రావు సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడసుదర్శన్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, కే.నరహరీ, గీసుగొండ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు మాజీ ఎంపీపీ దొనికెన మల్లయ్య స్థానిక సర్పంచ్‌లు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మంత్రి దయాకర్‌రావు

**పాలకుర్తి, డిసెంబరు 20 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలోని బషారత్ గార్డెలో శ్రీపాల ఉప్పల చారి-అంజమ్మల దంపతుల కుమారుడు సోమేశ్వరచారి-కృష్ణశ్రీ వివాహా వేడుకలకు, అలాగే మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన కొండూరు లక్ష్మీ-నర్సయ్య దంపతుల కుమారుడు సురేష్-ప్రియాంక వివాహ వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.



# బీటీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి



**నల్లబెల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

బీటీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని తప్పని సరిగా పాటించాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. నల్లబెల్లి మండలంలోని జాతీయ రహదారి నుండి మండల కేంద్రం మీదుగా దుగ్గొండి మండలం గిర్నిబావి వరకు 15 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు పనులను మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి దశ పనులు నెల రోజుల్లో పూర్తి కానున్నాయని అనంతరం రెండో దశ పనులు ప్రారంభం అవుతాయని ఆయన పేర్కొన్నారు. నాణ్యతతో కూడిన పనులను చేపడితే పలు కాలాల పాటు ప్రజలు గుర్తిస్తారని ఇది గ్రహించి పటిష్టమైన పనులను చేపట్టాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న సంబందిత గుత్తేదారులను ఎమ్మెల్యే అభినందించారు. మిగతా పనులను త్వరలో ప్రారంభిస్తామని ఈ పనులు ప్రారంభం కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి డీఈ రమాదేవి, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు



**నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గానికి మొత్తం 69 నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఒక్కో భవన నిర్మాణ వ్యయం 20 లక్షలు మొత్తం 13 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరూ అయినవి. మూడు రోజుల్లో భవన నిర్మాణానికి అనువైన స్థలాలు ఎంపిక చేస్తారని తెలిపారు.ఆరు నెలల్లో వాడుకలోకి రానున్న నూతన గ్రామ పంచాయతీ భవనాలు.ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీలు మరింత నూతనోత్సహాంతో వెలుగొందనున్నాయి.ఎమ్మెల్యే చొరవతో వరంగల్ జిల్లా లోని అత్యధికంగా నర్సంపేట నియోజకవర్గానికి మొత్తం 69 నూతన భవ నాలు మంజూరు చేసిన పంచాయతీ రాజ్ శాఖ.మండలాల వారీగా చెన్నా రావుపేట 07, దుగ్గొండి 11, ఖానాపురం 10, నర్సంపేట రూరల్ 10, నెక్కొండ 20, నల్లబెల్లి 11, మొత్తం 69 నూతన భవనాలు మంజూరై నవి. ఒక్కో భవనానికి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం కాను న్నాయి. మొత్తానికి కలిపి 13 కోట్ల 80 లక్షల రూపాయాల నిధులు విడుదల చేశారు.టెండర్ల ప్రక్రియ వెంటనే ప్రారంభం కానున్న భవనా లు. ఆరు నెలల్లో భవనాలు విధులు నిర్వహించనున్న పంచాయతీ పాలక మండలి.

# వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ జిల్లాలోని తూర్పు నియోజకవర్గంలోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ గుండాల మధన్ కుమార్, కుమారుడు యశ్వంత్, వాసంతిల వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వివాహ, విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి, అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టార్గెట్‌బాల్ పోటీలకు ఎంపిక

**దుగ్గొండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



మండలంలోని మాహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు శ్రీధర్, నిఖిల్, వివేకనంద, చందు, శ్రీకాంత్, కార్తిక్, రిషిపాల్, రిషి, జశ్వంత్‌లు రాష్ట్ర స్థాయి టార్గెట్‌బాల్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మంగళవారం గిర్నిబావిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న నర్సంపేట మినీ స్టేడియంలో తెలంగాణ టార్గెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా స్థాయి సీనియర్ పురుషుల టార్గెట్ బాల్ టోర్నమెంట్‌లో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందన్నారు. ఆటలు భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తుందన్నారు. ఉపాధ్యాయులు సతీష్, ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, కిరణ్, బషీర్, రమేష్, సుభాష్, కరుణాకర్, కృష్ణమూర్తి, అనిత, సునిత, కోమల, ప్రేమలత,పాల్గొన్నారు.